

# ఎల్లో సింగం
## YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 313 | పేజీలు 16 | వెల 4/- | శనివారం 1 నవంబర్ 2025


# రాజధాని నిర్మాణంలో వేగం పెంచండి



- గడువులోపే పనులు పూర్తి చేయాలని ఆదేశం
- వర్షాల జాప్యాన్ని భర్తీ చేయండి: సీఎం సూచన
- రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు.. రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి
- మెటీరియల్, మెషినరీ సమన్వయంపై సీఎం దృష్టి
- ప్రతి 15 రోజులకు పురోగతిపై సమీక్ష
- గ్రీనరీ, బ్యూటిఫికేషన్‌కు సమాన ప్రాధాన్యం
- ఐకానిక్ లుక్‌తో ప్రైవేట్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

*"అమరావతి రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా, గడువులోపే పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతి భవనం, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ మరియు ఐకానిక్ ప్రాజెక్టులకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశిస్తూ, వర్క్ ఫోర్స్, మెటీరియల్, మెషినరీ సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి 15 రోజులకు పనుల పురోగతిని సమీక్షించాలని ప్రభుత్వం నిర్దేశించింది. వరల్డ్ క్లాస్ అమరావతిని రూపొందించడానికి వేగం, నాణ్యత, సమన్వయం అనే మూడు మార్గదర్శకాలను పాటించాలని సీఎం చంద్రబాబు తెలిపారు."*

- వరల్డ్ క్లాస్ అమరావతి లక్ష్యం
- సీఆర్డీఏ సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

### కుంచనపల్లిలో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివార్ల ఆలయ

# పునఃనిర్మాణ, శంకుస్థాపన మహోత్సవం



**మంగళగిరి, అక్టోబర్ 31(ఎల్లో సింగం):**

మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివార్ల ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా జరిగింది.

శుక్రవారం విద్య, ఐటీ శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు గ్రామస్థులు, ఆలయ పునఃనిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులు బాణసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు.

వేదమంత్రోచ్ఛారణల మధ్య మంత్రి లోకేష్, కమిటీ సభ్యులతో కలిసి ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధాన్యాదివాసంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

తరువాత స్థానిక ప్రజలతో, కమిటీ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి రైతు పొలం సురక్షితమే లక్ష్యం!

- ❑ పంటపొలాల్లో యుద్ధప్రాతిపదికన నీటి నిల్వలు మళ్లించండి: సీఎం
- ❑ శాటిలైట్ చిత్రాలతో గుర్తించి 24 గంటల్లో పూర్తి కార్యాచరణ
- ❑ బాపట్లలో అత్యధిక నష్టం.. 60% క్షేత్రాలు నీట మునిగినట్లు నివేదిక
- ❑ ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించండి
- ❑ తుఫాన్ విధుల్లో ప్రతిభ చూపిన 100 మందికి సన్మానం
- ❑ టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

## మొంథా తుఫాన్ నష్టం..

# రూ.5,244 కోట్ల నష్టం



- ◆ కేంద్రానికి తక్షణ సాయం కోరిన రాష్ట్రం
- ◆ రోడ్లు, పంటలు, విద్యుత్ రంగాలకే పెద్ద దెబ్బ
- ◆ 19 జిల్లాల్లో.. 1,400 గ్రామాలు తుఫాన్ ఆగ్రహం
- ◆ 1.74 లక్షల రైతుల కష్టానికి తుఫాన్ దెబ్బ.. రూ.829 కోట్లు నష్టం
- ◆ 1.36 లక్షల మందికి పునరావాసం.. కేంద్ర బృందాలపై రాష్ట్రం ఎదురుచూపు
- ◆ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు కేంద్ర బృందాల విజ్ఞప్తి

### ప్రజాసేవా, సామాజిక ప్రతిభకు

# నారా భువనేశ్వరి కృషికి అంతర్జాతీయ గుర్తింపు




- ప్రతిష్ఠాత్మక సంస్థ ఐఓడీ నుంచి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు
- కార్పోరేట్ రంగంలోనూ దార్శనిక నాయకత్వానికి గోల్డెన్ పీకాక్ అవార్డు
- ప్రజా సేవలో ఎన్టీఆర్ ట్రస్ట్ చిహ్నం
- లండన్ వేదికపై ఈ రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకోనున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ భువనేశ్వరి

# అమరావతి నిర్మాణంలో వేగం పెంచండి

- గడువులోపే పనులు పూర్తి చేయాలని ఆదేశం
- వర్షాల జాప్యాన్ని భర్తీ చేయండి: సీఎం సూచన
- రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు.. రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి
- మెటీరియల్, మెషినరీ సమన్వయంపై సీఎం దృష్టి
- ప్రతి 15 రోజులకు పురోగతిపై సమీక్ష
- గ్రీనరీ, బ్యూటిఫికేషన్‌కు సమాన ప్రాధాన్యం
- ఐకానిక్ లుక్‌తో ప్రైవేట్ ప్రాజెక్టులు పూర్తి చేయండి
- వరల్డ్ క్లాస్ అమరావతి లక్ష్యం
- సీఆర్డీఏ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి, అక్టోబర్ 31(ఎల్లో సింగం):** రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్ధిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు.

**రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు**

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఫైనాన్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పొలం సురక్షితమే లక్ష్యం!

## పంటపొలాల్లో యుద్ధప్రాతిపదికన నీటి నిల్వలు మళ్లించండి: సీఎం

- శాటిలైట్ చిత్రాలతో గుర్తించి 24 గంటల్లో పూర్తి కార్యాచరణ
- బాపట్లలో అత్యధిక నష్టం.. 60% క్షేత్రాలు నీట మునిగినట్లు నివేదిక
- ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించండి
- తుఫాన్ విధుల్లో ప్రతిభ చూపిన 100 మందికి సన్మానం
- టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, అక్టోబర్ 31(ఎల్లో సింగం):** మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా రాష్ట్రంలో నీట మునిగిన పంట పొలాలను యుద్ధప్రాతిపదికన కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఎక్కడెక్కడ పొలాలు నీట మునిగాయో గుర్తించి శనివారం కల్లా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం స్పష్టం చేశారు. నియోజకవర్గం వారీగా శాటిలైట్ చిత్రాలను విడుదల చేసి... ఎక్కడైతే నీళ్లు నిలిచిపోయాయో అక్కడకి స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు తీసుకుని... పంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా తగు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ఎక్కువగా 60 శాతం మేర బాపట్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాల్లో నీరు నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బాపట్ల జిల్లాలో మాత్రం ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని విన్నవించారు.


**కేంద్రాన్ని తక్షణ సాయం కోరండి**

మొంథా తుఫాన్‌తో రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెనువెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలన్నారు. తుది నివేదిక సమర్పించేలోగా తక్షణ సాయం అందించేలా కేంద్రాన్ని కోరాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే కృష్ణా నదిలో ప్రస్తుతం కొనసాగుతున్న నీటి నిల్వల వివరాల గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే కృష్ణాలో వరద ఉధృతి తగ్గిందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. అలాగే మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు సుమారు 100 మందిని గౌరవించుకునేలా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు.



# కలిసికట్టుగా విపత్తును ఎదుర్కొన్నాం

- వైసీపీనే రాష్ట్రానికి నిజమైన విపత్తు.. విపత్కర పరిస్థితుల్లోనూ విషం చిమ్ముతున్నారు
- ప్రభుత్వ, కూటమి పార్టీల సమన్వయం: ప్రాణనష్టం తగ్గింపు
- పరకామణి కేసులో నిందితులను కాపాడే వైసీపీ ప్రయత్నం సిగ్గుచేటు
- క్రమశిక్షణ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తప్పవు: సీఎం
- ప్రజలకు అండగా నిలిచిన పార్టీ నేతల సేవాభావం ప్రశంసనీయం
- టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి, అక్టోబర్ 31(ఎల్లో సింగం):**

మొంథా తుఫాను వల్ల ఎవరికీ ఏ ఇబ్బంది రాకుండా ప్రభుత్వ యంత్రాంగం, కూటమి పార్టీలు కలిసి పని చేశాయని, దీనివల్ల ప్రాణ, ఆస్తి నష్టం బాగా తగ్గించగలిగామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం పార్టీ విభాగాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా పనిచేసి తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. తుఫాన్ ముప్పు ఉంటుందని సమాచారం అందగానే అందరినీ అలెర్ట్ చేశామన్నారు. వరద సమయంలో పార్టీ శ్రేణులు చూపిన సేవాభావం అభినందనీయమని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలకు అందించిన సాయం ప్రశంసనీయమని తెలిపారు. తుఫాను బాధితులకు అండగా నిలిచిన పార్టీ నేతల పనితీరునుచ, క్షేత్ర స్థాయిలో ఉండి పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలను సీఎం చంద్రబాబు అభినందించారు. విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో ప్రభుత్వం ముందుంటే దుష్ప్రచారంలో వైసీపీ నేతలు ముందున్నారని విమర్శించారు. తుఫాన్ వల్ల రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరగలేదని వైసీపీ బాధపడుతున్నట్లుందని ఎద్దేవా చేశారు. బాధితులకు అండగా నిలవకుండా రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్న వైసీపీ తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. వైసీపీ చేసే ఫేక్ ప్రచారానాలను పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**పరకామణి కేసులో నిందుతులను వైసీపీ కాపాడే ప్రయత్నం**

ప్రపంచ వ్యాప్తంగా భక్తుల మనోభావాలతో ముడిపడివున్న టీటీడీలో కూడా వైసీపీ నేతలు అవినీతికి పాల్పడి రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీశారు. కల్తీ నెయ్యి వ్యవహారం భక్తుల మనోభావాలను దెబ్బతీసింది. తిరుమల పవిత్రతను మంటగలిపారు. పరకామణి వ్యవహారంలో వైసీపీ నేతలు నిందితులను కాపాడే విధంగా వ్యవహరించటం సిగ్గుచేటు. వైసీపీ నేతలు టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు అని సిఎం అన్నారు.

**క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

'క్రమశిక్షణే తెలుగుదేశం పార్టీకి బలం. దాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇకనుంచి వారానికి ఒకరోజు తప్పనిసరిగా కేంద్ర పార్టీ కార్యాలయానికి వచ్చి పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానన్నారు. వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొనని నాయకుల వివరాలను సీఎం చంద్రబాబు తీసుకున్నారు. ప్రతి నాయకుడి పనితీరును నమోదు చేస్తున్నామని, వారి వ్యవహారశైలి ఆధారంగానే భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందన్నారు. ఈ మధ్య కాలంలో తలెత్తిన వివాదాలపై క్రమశిక్షణా కమిటీ ఆయా నేతలతో మాట్లాడి వివరణ తీసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఉపేక్షించేదిలేదు. పార్టీ కోసం పనిచేసిన వారందరికీ పదవులు వస్తాయి. కష్టపడి పని చేసిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుంది. నాయకులు పార్టీ పట్ల నిబద్ధతతో నడుచుకోవాలి' అని సీఎం హెచ్చరించారు.

# మొంథా తుఫాన్ నష్టం.. రూ.5,244 కోట్ల నష్టం

## - కేంద్రానికి తక్షణ సాయం కోరిన రాష్ట్రం

- రోడ్లు, పంటలు, విద్యుత్ రంగాలకే పెద్ద దెబ్బ
- 19 జిల్లాల్లో.. 1,400 గ్రామాలు తుఫాన్ ఆగ్రహం
- 1.74 లక్షల రైతుల కష్టానికి తుఫాన్ దెబ్బ - రూ.829 కోట్లు నష్టం
- 1.36 లక్షల మందికి పునరావాసం.. కేంద్ర బృందాలపై రాష్ట్రం ఎదురుచూపు
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు కేంద్ర బృందాల విజ్ఞప్తి



**అమరావతి, అక్టోబర్ 31(ఎల్లో సింగం):**

మొంథా తుఫాన్ నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర హెూం శాఖ కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక నివేదికను పంపారు. ఇప్పటివరకు ఉన్న అంచనాల ప్రకారం 17 శాఖలు, రంగాలకు సంబంధించి మొత్తం రూ.5,244 కోట్లు నష్టం వాటిల్లినట్టు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది. ప్రస్తుతం ప్రాథమిక అంచనాల ప్రకారమే నివేదిక సమర్పించామని, పూర్తి స్థాయిలో వివరాలు వస్తే నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. ప్రాథమిక నివేదికలో అంశాలవారీగా ఏయే శాఖలు, ఏయే రంగాల వారీగా ఎంతమేర నష్టం వాటిల్లిందన్న సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొందుపర్చింది. అలాగే, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలను పేర్కొంది. ఆర్టీజీఎస్ నుంచి తుఫాన్ ప్రభావాన్ని గమనిస్తూ ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు ప్రభుత్వం ఏ విధంగా తీసుకుందో వివరించింది. 19 జిల్లాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించినట్టు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉందని నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలోని 249 మండలాల పరిధిలోని 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుఫాన్ ప్రభావం పడింది. 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని స్పష్టం చేసింది. తుఫాన్ వల్ల సంభవించిన నష్టాన్ని శాస్త్రీయంగా మదింపు చేసినట్టు పేర్కొంది. ఈ మేరకు తుఫాన్ తీవ్రతను అద్దం పట్టేలా ఫోటోలను లేఖతో జతపరిచి... తుఫాన్ నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్రానికి కేంద్ర బృందాలను పంపాల్సిందిగా కోరింది.

**దెబ్బతిన్న 4,794 కి.మీ. ఆర్ అండ్ బీ రహదారులు**

అధికారులు రూపొందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం... అత్యధికంగా రహదారులు, వ్యవసాయం-అనుబంధ రంగాల్లో నష్టం సంభవించినట్టు పేర్కొన్నారు. తుఫాన్ వల్ల ముగ్గురు మరణించినట్టు వెల్లడించారు. 4,794 కి.మీ. మేర ఆర్ అండ్ బీ రహదారులు, 311 కల్వర్టులు-బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని స్పష్టం చేశారు. ఈ నష్టం రూ.2,774 కోట్ల మేర ఉందని వివరించారు. 18 జిల్లాల్లోని 862 కి.మీ. మేర పంచాయతీ రాజ్ రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో ఈ శాఖకు రూ.454 కోట్ల నష్టం జరిగింది. 48 పట్టణ ప్రాంతాల్లోని రోడ్లు, భవనాలు, ఇతర మౌలిక వసతులు విధ్వంసమయ్యాయి. వీటి పునరుద్ధరణకు రూ.109 కోట్లు వ్యయం కానుందని నివేదికలో చెప్పారు.

**1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం**

వ్యవసాయ రంగానికి సంబంధించి 1.38 లక్షల హెక్టార్లలోని 2.96 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులు దెబ్బతిన్నాయని... దీంతో రూ.829 కోట్ల వరకు రైతులు నష్టపోయినట్టు నివేదిక చెబుతోంది. మొత్తం 1.74 లక్షల మంది రైతులపై తుఫాన్ ప్రభావం చూపించింది. 12,215 హెక్టార్లలోని రూ.40 కోట్ల విలువైన ఉద్యానపంటలు దెబ్బతినగా 23,979 మంది ఉద్యాన రైతులకు నష్టం జరిగింది. ఆక్వారంగంలో 32 వేల ఎకరాల్లోని రూ.514 కోట్ల విలువైన పంటను రైతులు కోల్పోయారు. మరోవైపు 2,261 పశు సంపదను నష్టపోయారు.

**విరిగిపడ్డ 2,817 విద్యుత్ స్తంభాలు**

రాష్ట్రంలోని 2,817 విద్యుత్ స్తంభాలు నేలకొరగ్గా, 26,575 డీటీఆర్‌లు ధ్వంసమయ్యాయి. 429 కి.మీ. మేర విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. దీని వల్ల విద్యుత్ శాఖకు రూ.19 కోట్ల వరకు నష్టం జరిగింది. ఇక, రూ.234 కోట్ల మేర నష్టం నీటిపారుదల శాఖకు కలిగింది. అలాగే, 23 జిల్లాల పరిధిలోని 3,045 ఇళ్లు ధ్వంసమైనట్టు ప్రాథమిక నివేదికలో గుర్తించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, చేనేత మగ్గాలు అన్నీ కలిపి రూ.122 కోట్ల నష్టం వాటిల్లింది. మరోవైపు, 1,464 చోట్ల రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయగా 1,36,907 మందికి పునరావాసం కల్పించారు. సహాయక చర్యల కోసం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా రూ.32 కోట్లు ఖర్చు పెట్టినట్టు అధికారులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

# లండన్‌కు సీఎం చంద్రబాబు దంపతులు

- వ్యక్తిగత పర్యటనలో భాగంగా యూకేకు సీఎం
- ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డ్ - 2025కు ఎంపికైన నారా భువనేశ్వరి
- ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్న భువనేశ్వరి
- ఏపీజే అబ్దుల్ కలాం, రాజశ్రీ బిర్లా సరసన భువనేశ్వరి పేరు
- తెలుగు గౌరవానికి నారా దంపతుల కృషి ప్రతీక
- లండన్‌లో 4 తేదీ జరిగే రెండు అవార్డులు కార్యక్రమంలో పాల్గోనున్న చంద్రబాబు దంపతులు

**అమరావతి, అక్టోబరు 31(ఎల్లో సింగం):**
వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. సతీమణి భువనేశ్వరితో కలిసి శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి లండన్ కు బయల్దేరి వెళ్లనున్నారు. నవంబరు 4 తేదీన ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరికి  ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ లండన్ లో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు అందించనుంది. అలాగే, హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి అదే వేదికపై అందుకోనున్నారు. ఈ  కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు అవుతారు. విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నారా



భువనేశ్వరిని డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025కు ఎంపిక చేసింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును సంస్థ ఆమెకు అందించనుంది. లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్‌లో జరిగే కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నుంచి భువనేశ్వరి ఈ అవార్డును అందుకోనున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సామాజిక సాధికారితకు పాటుపడుతున్న వ్యక్తిగా ఆమెను ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో చైర్మన్ గోపిచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ చైర్ పర్సన్ రాజశ్రీ బిర్లా, సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వీ, దుబాయ్ ఎలక్ట్రిసిటీ, వాటర్ అథారిటీ ఎండీ సయీద్ మహ్మద్, హీరో ఎంటర్ ప్రైజెస్, గోయెంకా గ్రూప్ సంస్థల చైర్మన్ సంజీవ్ గోయెంకా వంటి దిగ్గజ వ్యక్తులు గతంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు.

### హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు

ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హెూదాలోనూ భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్నారు. ఎఫ్ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ కు జాతీయ స్థాయిలో ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడీ ఎంపిక చేసింది.

### పారిశ్రామిక వేత్తలతో సీఎం భేటీలు

లండన్‌లో వ్యక్తిగత పర్యటన అనంతరం పలు కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొననున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి లండన్‌లోని పారిశ్రామికవేత్తలు, పలువురు ప్రవాసాంధ్రులతోనూ సీఎం భేటీ కానున్నారు. నవంబరు 6 తేదీన సీఎం తిరిగి   రానున్నారు.

# ప్రజాసేవ, సామాజిక ప్రతిభకు

# నారా భువనేశ్వరి కృషికి అంతర్జాతీయ గుర్తింపు

- ప్రతిష్టాత్మక సంస్థ ఐఓడీ నుంచి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు
- కార్పోరేట్ రంగంలోనూ దార్శనిక నాయకత్వానికి గోల్డెన్ పీకాక్ అవార్డు
- ప్రజా సేవలో ఎన్టీఆర్ ట్రస్ట్ చిహ్నం
- లండన్ వేదికపై ఈ రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోనున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ భువనేశ్వరి

**అమరావతి, అక్టోబరు 31(ఎల్లో సింగం):**
సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రజాసేవ– సామాజిక ప్రభావం అంశంలో చేసిన కృషికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. భారత్ లోని ప్రముఖ సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (IOD) ఆమెను డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డుకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ప్రజా సేవ, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు ప్రతీ ఏటా ఈ అవార్డులకు ఐఓడీ ఎంపిక చేస్తుంది. 2025 ఏడాదికి



గానూ డిస్టింగ్విష్డ్ ఫెలోగా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న నారా భువనేశ్వరిని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఇవ్వాలని నిర్ణయించింది. నవంబర్ 4 తేదీన లండన్ లో జరిగే గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో  నారా భువనేశ్వరి ఈ అవార్డును స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార, సామాజిక, పరిపాలనా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. ఇంతకు ముందు ఈ ప్రతిష్మాత్మక అవార్డును భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో–ఛైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్య బిర్లా గ్రూప్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు అందుకున్నారు. ఈ అవార్డుతో అలాంటి విశిష్ట వ్యక్తుల జాబితాలో ఇప్పుడు నారా భువనేశ్వరి చేరనున్నారు. ప్రస్తుతం ఆమె నేతృత్వం వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్టు, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, విపత్తు సహాయం లాంటి అంశాల్లో సేవ కార్యక్రమాలను నిర్వహిస్తోంది... ప్రజలకు సేవలందిస్తోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, ఎన్టీఆర్ విద్యార్థి సహాయ పథకాలు, విపత్తు నిర్వహణ సేవలు, మహిళల ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాయి. ప్రత్యేకించి తలసేమియా రోగులకు ఉచితంగా బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్స్ నిర్వహించటంతో పాటు దీనిపై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువైన సీఎం సతీమణి నారా భువనేశ్వరి ప్రజాసేవా నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

### హెరిటేజ్ ఫుడ్స్ కు కార్పోరేట్ గవర్నెన్సు ఎక్సలెన్స్ లో గోల్డెన్ పీకాక్ అవార్డు

నారా భువనేశ్వరి మహిళా నాయకత్వానికి స్ఫూర్తిగానూ నిలుస్తున్నారు. కార్పోరేట్ సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ కు వైస్ చైర్ పర్సన్, ఎండీగా ఉన్న ఆమె... ఆ సంస్థను పారదర్శకత, సామాజిక బాధ్యతతో నడిపిస్తు న్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మక డెయిరీ బ్రాండ్ గా హెరిటేజ్ సంస్థను తీర్చిదిద్దారు. సంస్థ ఎదుగుదల, నూతన ఉత్పత్తుల ఆవిష్కరణలతో పాటు కోట్ల మంది వినియోగదారులకు హెరిటేజ్ ఉత్పత్తులు చేరువ చేయటంలో నారా భువనేశ్వరిది కీలక పాత్ర. ప్రత్యేకించి హెరిటేజ్ ద్వారా రైతుల సాధికారితకు పెద్ద పీట వేస్తున్నా రు. వాణిజ్య రంగంలో ఆమె అందిస్తున్న సేవలకుగానూ దేశంలోని అత్యంత శక్తివంతమైన మహిళా వ్యాపారవేత్తల్లో నారా భువనేశ్వరి ఒకరని 2013లోనే ఫార్చ్యూన్ ఇండియా పేర్కొంది. ఎఫ్ఎంసీజీ రంగంలో అత్యుత్తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్న హెరిటేజ్ ఫుడ్స్ కు దక్కిన ఎక్సెలెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును ఆ సంస్థ వీసీఎండీ హెూదాలో నారా భువనేశ్వరి అందుకోనున్నారు. లండన్ లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఐఓడీ నుంచి ప్రతిష్టాత్మక అవార్డును ఆమె స్వీకరించనున్నారు.

## ఆనాటి మధుర జ్ఞాపకం 393

### 393 అంబాసిడర్‌తో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న సీఎం సీబీఎన్

**అమరావతి, అక్టోబర్ 31(ఎల్లో సింగం):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను మూడు దశాబ్దాల క్రితం ఉపయోగించిన అంబాసిడర్ కారును పరిశీలించి, ఆ కారుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 393 నెంబరుతో ఉండే ఈ అంబాసిడర్ కారు చంద్రబాబు నాయుడు సొంత వాహనం. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 393 నెంబర్ ఉన్న అంబాసిడర్ కాన్వాయిలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించేవారు. 393 అంబాసిడర్ అంటేనే సీబీఎన్ బ్రాండ్ కార్ అనేలా ఈ కారు గుర్తింపు పొందింది. ప్రస్తుతం నాలుగోసారి సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు... భద్రతా పరంగా ఆధునిక వాహనాలు వినియోగిస్తున్నా... తన సొంత కారు అయిన నాటి అంబాసిడర్ ను మాత్రం అపురూపంగానే చూసుకుంటున్నారు. ఇప్పటి వరకు హైదరాబాదులో ఉన్న ఈ కారును అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇకపై ఉంచనున్నారు. పార్టీ కార్యాలయానికి వచ్చి... తిరిగి వెళ్తున్న సమయంలో ఆనాడు తాను వాడిన అంబాసిడర్ కారును చంద్రబాబు పరిశీలించి... ఆ కారులో తన ప్రయాణ స్మృతులను గుర్తు చేసుకున్నారు



# తుఫాన్ అనంతరం పంట నష్టం తగ్గింపుపై జేడీలతో

## టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు



**- పంట రక్షణకు రైతులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదేశించిన మంత్రి**
**- పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించిన మంత్రి**
**- రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వలక్ష్యమని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి, ఎల్లో సింగం

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, పంట రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు జాయింట్ డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుల కష్టానికి ప్రతిఫలం లభించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్న తెలిపారు. పంట నష్టం తగ్గించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్ మరియు మెట్రోలాజికల్ అధికారులతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలు ఖచ్చితంగా సేకరించి, రైతులకు ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలు ఖచ్చితంగా సేకరించి, రైతులకు తక్షణ ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రవేత్తల సహాయంతో పంట రక్షణ పద్ధతులు అమలు చేయాలని సూచించారు. రైతుల సమస్యలు, నష్టాలపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక అందించాలని, వాటిని త్వరగా ప్రభుత్వానికి సమర్పించి సాయం అందించే దిశగా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతు భవిష్యత్తు మనకు ప్రాధాన్యం. ప్రతి ధాన్యపు గింజ విలువైనది. రైతుకు నష్టం రాకుండా ప్రతి అధికారి నిబద్ధతతో వ్యవహరించాలి అని పేర్కొన్నారు. గురువారం క్రిష్ణా జిల్లాలో పంట ముంపు ప్రాంతాలు పర్యటించినప్పుడు రైతులు తమ పంట నష్టం క్రింద నమోదు చేసుకుంటే ఆ భూమిపై పండిన వరి అమ్ముకోడానికి అవ్వదు అని రైతులు నాతో చెప్పుకున్నారని, వ్యవసాయశాఖ మరియు సివిల్ సప్లయి డిపార్ట్మెంట్ వాళ్లతో మాట్లాడటం జరిగింది. వారకి పూర్తి సూచనలు (ఇన్ స్ట్రక్షన్స్) ఇవ్వడం జరిగింది. గతంలో SDRF రిలీఫ్ కింద పరిహారం తీసుకున్న వారు అందరికీ ఈ ఇబ్బంది వచ్చింది. కావున ఈ సారి ఆ ఇబ్బంది రాకుండా ఇరు శాఖలకు సూచనలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

**వరి పంటకు నష్టాన్ని తగ్గించుకోవడానికి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి**

మొంథా తుఫాను కారణంగా కృష్ణ, గోదావరి, డెల్టా జిల్లాల్లో వరి పంట పూత దశ, పాలు పోసుకునే దశ మరియు కోత దశల్లో ఉండగా భారీ ఈదురుగాలులు, వర్షాల ప్రభావంతో అనేక వరి చేలు పడిపోయి నీట మునిగిన నేపథ్యంలో, నష్టం తీవ్రత తగ్గించేందుకు రైతులు అత్యవసరంగా కొన్ని కీలక చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు సూచించారు. పూత దశ నుంచి పాలు పోసుకునే దశ వరకు పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే అంతర్గత కాలువల ద్వారా తొలగించడం అత్యంత ముఖ్యం. నీరు తగ్గిన వెంటనే ఎకరాకు 400 మి.లీ హెక్సాకోనాజోల్ లేదా 200 మి.లీ ప్రోపికోనాజోల్ పిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగుళ్ల వ్యాప్తి తగ్గుతుందని సూచించారు. పరిస్థితులు అనుకూలిస్తే పడిపోయిన చేలను పైకి లేపి కట్టుకోవాలి. అలాగే నిలబడి ఉన్నా, పడిపోయినా గింజలు రంగు మారకుండా, మాగుడు మరియు మానిపండు తెగుళ్ల వ్యాప్తి చెందకుండా ఎకరాకు 200 మి.లీ ప్రోపికోనాజోల్ తప్పనిసరిగా పిచికారీ చేయాలి. పాలు పోసుకునే దశలో ఉన్న పంటలకు కూడా ఇదే విధంగా నీటిని కాలువల ద్వారా తొలగించి చేలను పైకి లేపడం కీలకం. గింజ గట్టిపడే దశ మరియు కోత దశలో చేలు నీట మునిగితే వెంటనే నీటిని బయటకు పంపాలి. కోత దశలో కంకిలో మొలకలు కనిపిస్తే, నీరు బయటకు తీసిన తర్వాత 5% ఉప్పు ద్రావణం (లీటరు నీటికి 50 గ్రా ఉప్పు) పిచికారీ చేయడం ద్వారా మొలక పడటం, రంగు మారడాన్ని తగ్గించవచ్చు. గింజ గట్టిపడే దశలో కూడా చేలను పైకిలేపి కట్టుకోవడం, నీటిని వేగంగా తొలగించడం తప్పనిసరి. ఇప్పటికే కోసి కుప్పలుగా ఉన్న ధాన్యాన్ని వర్షం నుండి రక్షించేందుకు బరకాలు కప్పాలి. రెండు మూడు రోజులు ఎండబెట్టే అవకాశం లేకపోతే, కుప్పల్లో మొలక రాకుండా, రంగు మారకుండా ప్రతి క్వింటాకు 1 కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలపడం ద్వారా రక్షణ పొందవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు గారు సూచించారు.

# తిరుమల శ్రీవారి సేవలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

**-టిడిపి నాయకులు, సన్నిహితులతో కలిసి స్వామివారి దర్శనం**
**-ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేసిన వేద పండితులు**
**-రాష్ట్రంలో తుఫాన్ ప్రభావం నుంచి త్వరగా కోరుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే**



అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారి సేవలో గడిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రమణ్యం, నాయకులు, బంధుమిత్రులతో కలిసి ఆయన తిరుమలకు వెళ్లారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో భాగంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి వేద పండితులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వామి వారిని ఎప్పుడు దర్శించుకున్న ఒక ప్రత్యేకమైన అనుభూతి ఉంటుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు చాలా ప్రాంతాల్లో రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. ఈ పరిస్థితి నుంచి వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్వామి వారి ఆశీస్సులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పుడు ఉండాలని ఆయన రాష్ట్రానికి మరిన్ని సేవలందించాలని కోరుకున్నారు.

# పొక్కునూరు గ్రామంలో ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలను స్వీకరించిన ప్రభుత్వ విప్





చందర్లపాడు ఎల్లో సింగం రిపోర్టర్

మండలం లో పొక్కునూరు గ్రామంలో శుక్రవారం నాడు ప్రజా దర్బార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ కోట వీరబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి వినతులను స్వయంగా స్వీకరించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను, అభ్యర్థనలను, ముఖ్యంగా ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన అకాల వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలపై నష్టపరిహారం ఇవ్వవలసినదిగా అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ %-%“ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం. తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు న్యాయమైన పంట నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదికలు పంపించి తక్షణ చర్యలు తీసుకుంటాం. ప్రతి అర్జీపై అధికారుల ద్వారా సమీక్ష జరిపించి త్వరితగతిన పరిష్కారం చూపిస్తాం,” అని తెలిపారు.అలాగే గ్రామ అభివృద్ధి, రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి అంశాలపై వచ్చిన వినతులను పరిశీలించి సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో అనుసంధానం కొనసాగిస్తూ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రతి గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె తెలిపారు.

# సంగోడి స్పటిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన

## గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

రంపచోడవరం అక్టోబర్ 21 (ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములు పంచాయతీ సంగోడి గ్రామంలో ఉన్న స్పటిక శివాలయాన్ని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని దేవుడి సన్నిధికి రావడం ద్వారా మనస్సాంతి దొరుకుతుందని హాయిగా ఉండగలమని ప్రతి ఒక్కరితో ప్రేమ అభిమానులతో మెలగవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఓం శాంతి ప్రతినిధులు చైర్మన్ శ్రావణ్ కుమార్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టిడిపి నాయకులు గడుతుల మురళి, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం...

## ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి





దేవీపట్నం (ఎల్లో సింగం ప్రతినిధి

)మొంథా తుఫాను వలన నష్ట పోయిన అందరిని ఆదు కుంటామని ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి భరోసా కల్పించారు. మండలంలో ఇటీవల మొంథా తుఫాను వలన నష్ట పోయిన బాధితులను తెదేపా మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె బాధితులను ఓదార్చారు. పెద్ద భీంపల్లిలో మినుము పంట వేసి నష్ట పోయిన ప్రగడ దిగేశ్వరరావు, గేదెల సుబ్బారావుల పంట పొలాల్లోకి వెళ్లి స్వయంగా దగ్గరుండి పరిస్థితిని చూసి ఓదార్చారు. అలాగే ఇందుకూరుపేటలో కొత్తపల్లి వీర భద్రం, కొత్తపల్లి చిత్తబ్బాయి మరియు పోతుల గంగాజలంల పంటలను పరిశీలించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్ట పోయిన అందరికీ ఎలాంటి

తారతమ్యం పరిహారం అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రస్తుత వాతావరణం పరిస్థితులు వలన ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని సంభంధిత అధికారులకు ఆదేశించారు. సహాయక చర్యల్లో కూటమి నాయకులు ముందువరుసలో ఉండాలన్నారు. అలాగే పలు స్థానిక సమస్యలు ఆమె కి తెలుపగా ఆయా సమస్య లు పరిస్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలోమాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు,తైలం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,కొండ్ల చిన్న కొండారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జొన్నల రాంబాబు(నాని),ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,కేశవరపు చంద్ర కుమార్(పండు), తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అరకు పార్లమెంటు బీసీ ఉపాధ్యక్షులు ముచ్చు నాగేశ్వరరావు,సూరం లేకిని గంగభవాని,అడబాల వీరభద్రరావు,జొన్నల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, మండల ఎస్టీ కమిటీ అధ్యక్షులు సోదే వెంకన్నదోర, మండల రైతు కమిటీ అధ్యక్షులు చారపు రాంబాబు, మండల బీసీ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు,సెక్రటరీ ఈరేటి బ్రహ్మాజీ, పేరుగాని ఏసు,ఈత శివాజీ, కాసాని వెంకటేశ్వరరావు, మట్ట నరసింహమూర్తి(కాపు), కొత్తపల్లి సత్యనారాయణ, కారం పోచమ్మ, పుట్టపల్లి మల్లేష్,కర్రి రాజీవ్,దాకరపు సత్యనారాయణ,సామిరెడ్డి రామకృష్ణ, పోతుల శ్రీనివాసు, కోసు కుమారి, అడ్డాల వెంకటలక్ష్మి,దబ్బా నాని, మడకం శ్రీనివాసు, దివిటి ఆంజనేయులు, సిద్ధ శ్రీనివాస్, ముచ్చు చిన్ని, బంటుమిల్లి లక్ష్మణ్, కొమరం మల్లేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు శారపు రాయుడు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కారం తమ్మన్న దొర, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ ఎస్. సాల్మన్ రాజు, వ్యవ సాయ అధికారి వెంకటేశ్వరావు, మరియు వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు....

## పటేల్ కు నివాళులు అర్పించిన కలెక్టర్, ఎస్పీ, జేసీ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

భారత దేశ మాజీ ఉప ప్రధాని, మాజీ కేంద్ర హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా జరిగాయి. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ,జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. మాధవ్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హెూం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని కొనియాడారు. నేడు ఆయన 149వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జయంతి వేడుకలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఏకీకృత భారతదేశాన్ని రూపొందించే పనికి పటేల్ నాయకత్వం వహించారని, దాదాపు 565 స్వయం పాలక రాచరిక రాష్ట్రాలను 1947 భారత స్వాతంత్ర్య చట్టం ద్వారా విలీనం చేసేందుకు ఒప్పించిన ఘనత ఆయనదని కలెక్టర్



వివరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వం త్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ భాగస్వామ్యమై పటేల్ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం

## ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం





కుప్పం, అక్టోబర్/ఏల్లో సింగం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ సమైక్యత దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం సమన్వయకర్త శ్రీ ఎల్ బి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా కె వి చిదంబరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు మానవహారాన్ని నిర్వహించి, కళాశాల నుండి పి ఈ ఎస్ మెడికల్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి చిదంబరం మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత జాతీయ సమైక్యత భావంతో ముందుకు వెళ్లడానికి దేశంలోని అనేక సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి వల్లభాయ్ పటేల్ గారి మాటలు మంత్ర శక్తులుగా పనిచేశాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి నారాయణమూర్తి, ఎల్ బి ప్రదీప్ కుమార్, డా సి రాజ్యలక్ష్మి, డా కె మాధవి, డా ఏ చంద్రబాబు, డా జి నాగరాజు, ఎల్లప్ప, బాలకృష్ణ తదితర అధ్యాపక అధ్యాపకేతరులు విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మహిళలపై నేరాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి...

## జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

జిల్లాలో మహిళలపై వరకట్న, లైంగిక, ఇతర వేధింపులు, నేరాలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వరకట్న నిషేధ చట్టం -1961 , మిషన్ శక్తి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడేళ్లలో వరకట్న, ఇతర లైంగిక వేధింపుల కేసులు తగ్గుముఖం పట్టాయని అన్నారు. జిల్లాలో ఎటువంటి వేధింపుల కేసులు లేకుండా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయం తోనే అది సాధ్యం అవుతుందని తెలిపారు. మహిళల సాధికారత, భద్రతా దిశగా అడుగులు వేయాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రత, రక్షణతో పాటు సాధికారతను మరింత బలోపేతం చేయాల ని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఎస్. వి. మాధవ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లో మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టా యని చెప్పారు. పోక్సో కేసులు నమోదు అవుతున్నాయని, ఇటీవలే ఒక పోక్సో కేసు నమోదైనట్లు చెప్పారు. అటువంటి వారికీ కౌన్సిలింగ్ ఇస్తున్నామని చెప్పారు. పార్వతీ పురం, పాలకొండ, సాలూరు లలో మూడు శక్తి బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నా రు.ఈ శక్తి బృందాలు మహిళలపై నేరాల గురించి ఎక్కువ అవగాహన కల్పిస్తారని, అవగాహన, సాధికారతను ప్రోత్సహించడా నికి పాఠశాలలు మరియు కళాశాలలలో శక్తి వారియర్ గ్రూపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యాసంస్థలు, హాట్‌స్పాట్‌లు, బాలికల హాస్టళ్లు మరియు జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో



శక్తి బృందా లు స్థానిక పోలీసు సిబ్బంది సమన్వయం తో గుడ్ టచ్ అండ్ టచ్, పోక్సో చట్టం, మహిళలకు సంబంధించిన నేరాలు, బాల్య వివాహాలు మరియు అత్యవసర సంప్రదిం పు నెంబర్లు (112.181.1930, 1098) మొదలైన వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.జిల్లా మహి ళా శిశు సంక్షేమ అధికారి టి.కనకదుర్గ జిల్లా లో వరకట్న నిషేధ చట్టం, మిషన్ శక్తి కార్య క్రమాల అమలుపై కలెక్టరుకు వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.య శ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశా లి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డీఎస్పీ ఎం. రాంబాబు, జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ కుమార్, జిల్లా రవాణా అధికారి టి.దుర్గాప్ర సాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి పి.వెంక టేశ్వర రావు, ఇతర జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ ను చంద్రబాబు సమర్ధంగా ఎదుర్కొన్నారు..

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:-
మొంథా తుపాను ప్రభావాన్ని చంద్రబాబు ప్రభుత్వం సమర్ధంగా ఎదుర్కొని ఎక్కడా ప్రాణనష్టం లేకుండా చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. అది ప్రజల ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో తక్కువ నష్టం జరగడం అదృష్టమని, కొద్దిగా పంట నష్టం జరిగిందని తెలిపారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. అలాగే పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు 25 కిలోల బియ్యం, ఉల్లి, బంగాళాదుంపలు, లీటరు ఆయిల్ తో పాటు ఇద్దరు ఉన్న కుటుంబానికి రెండు వేలు, ముగ్గురు కంటె ఎక్కువ మంది ఉన్న కుటుంబానికి మూడు వేలు చొప్పున ఆర్ధిక సాయం పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తుఫాను ప్రకటన వెలువడిన నాటి నుండి అనుక్షణం అధికారులు, నాయకులను అప్రమత్తం చేస్తూనే ఉన్నారని, దీంతో తుఫాను నష్టాన్ని భారీగా తగ్గించామని చెప్పారు. ఈ



కార్యక్రమం టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఇచ్చిన మాట ప్రకారం డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం .....

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపినట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. డంపింగ్ యార్డ్ వద్ద వ్యర్ధాన్ని రీసైక్లింగ్ చేసే యూనిట్లు ఆయన శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను సంపదగా మార్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. తరుణ్ ఏజెన్సీ చెత్తను రీసైక్లింగ్ చేసే చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. దశలవారీగా చెత్తనంతటిని రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. కొన్ని దశాబ్దాలుగా దుర్గంధ భరితంగా ఉండే ఈ ప్రాంతం పచ్చని వనముగా తయారు చేసే ప్రణాళిక సిద్ధం చేశామని ఎమ్మెల్యే వివరించారు. చెత్త అంతటినీ రీసైక్లింగ్ చేసిన తర్వాత అక్కడ మొక్కలు తదితర వాటిని పెంచి సుందరమైన వనంగా తీర్చిదిద్దుతామన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య త్వరలోనే పూర్తిగా పోతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏదైనా మాట



ఇచ్చిందంటే దానిని చేసి చూపుతుందని మరోసారి రుజువు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మహిళల ఆరోగ్యం పట్ల చంద్రబాబుకు ప్రత్యేక శ్రద్ధ.....

## సఖి సురక్ష ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
మహిళల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సఖి సురక్ష కార్యక్రమా న్ని పార్వతీపురంలోని విజయలక్ష్మీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెప్మా ఆద్వర్యంలో డ్వాక్రా మహిళలకు అన్ని రకా ల ఆరోగ్య పరీక్షలను ఉచితంగా చేయడం ప్రశంసనీయమన్నారు.మహిళల ఆరోగ్యపరి రక్షణతో పాటు వారి ఆర్ధిక ప్రగతికి చంద్రబా బు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని వెల్లడించారు ప్రజల కోసం ఆలో చించే నాయకత్వలక్షణాలు చంద్రబాబు సొంతమని పేర్కొన్నారు.సఖిసురక్ష కార్యక్ర మాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మెప్మా అధికారులు, డాక్టర్లు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు...



# పటేల్ బతికుంటే దేశం అఖండ భారతావనిగా ఉండేది...

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
సర్దార్ వల్లభాయ్ పటేల్ బతికుంటే దేశం అఖండ భారతావనిగా వెలుగొందేదని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నా రు. వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పార్వతీపురం టీడీపీ కార్యాలయంలో ఆయ న చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ 1100 సంస్థా నాలను భారత్ లో విలీనం చేయించారని, లేకుంటే దేశం ఎన్నో ముక్కలుగా మారేదని పేర్కొన్నారు. కశ్మీర్ భారత్ లో ఉండటానికి, సిక్కిం దేశంలో విలీనం కావడానికి పటేల్ కారణమని తెలిపారు.దేశాన్ని ఐకమత్యం గా ఉంచడానికి పటేల్ ఎంతో చేసారని చెప్పారు.ప్రపంచ దేశాలన్నీ భారతదేశాన్ని ఏకాకిని చేసినపుడు పటేల్ చొరవ



చూపి మిగిలిన భారతీయ నాయకులకు ధైర్యం చెప్పి సంస్థానాదీశులను ఒప్పించి దేశంలో విలీనం చేయించారని గుర్తు చేశారు. ఆయ న సేవలను గుర్తిస్తూ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఎమ్మెల్యే తెలియజే శారు. ఉప ప్రదానిగా దేశానికి ఎన్నో విధాలు గా సేవలందించిన పటేల్ ఉక్కు మనిషిగా చరిత్రలో నిలిచిపోయారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు.

# తుఫాను నష్టాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్, రైతులకు న్యాయం కోరుతూ మంత్రి అచ్చెన్నాయుడు తో ఫోన్ సంభాషణ.





చందర్లపాడు , ఎల్లో సింగం రిపోర్టార్
తుఫాను ప్రభావంతో మండలంలోని చింతలపాడు గ్రామంలో వరి మరియు పత్తి పంటలు పడవ్వగా. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో పాటు లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నేతలతో కలిసి నష్టం వాటిల్లిన పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.పంటల నష్టాన్ని స్వయంగా పరిశీలించిన అనంతరం, రైతుల ఆవేదనను గమనించిన ఆమె, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరపు అచ్చెన్న నాయుడు తో ఫోన్ ద్వారా సంప్రదించి, తుఫాను బాధిత రైతులకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నష్టపరిహారం, పునరావాసం, అవసరమైన విత్తన, ఎరువుల సహాయం అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె మంత్రి ని కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, “ప్రకృతి విపత్తుల సమయంలో రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత. రైతుల కష్టాన్ని ప్రభుత్వం గౌరవంగా తీసుకుంటుంది. తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం,” అని హామీ ఇచ్చారు.రైతులు ఆమె చొరవను ప్రశంసిస్తూ, తమ సమస్యలను ప్రభుత్వానికి చేరవేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన రైతులకు ధైర్యాన్ని కలిగించడమే కాక, సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసింది.

# పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన

## పోలీసులు స్థానికులు ,విద్యార్థు లు రక్తదాతలు



సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం
సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది, ఈ రక్తదాన శిబిరాన్ని ఉదయం డివిజనల్ పోలీస్ అధికారి చెంచుబాబు ప్రారంభించారు, ఈ రక్తదాన శిబిరం లో సి ఐ మురళీకృష్ణ రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచారు, అలాగే సి ఐ తో పాటు తడ సూళ్లూరుపేట శ్రీహరి కోట ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది , , విద్యార్థినీ విద్యార్థులు , యువకులు స్థానికులు సుమారు 132 మంది పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా వచ్చి 132 యూనిట్ల రక్తాదనం చేయడం జరిగింది, స్థానిక సూళ్లూరుపేట ఎస్ ఐ బ్రహ్మనాయుడు అద్వర్యం లో ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ డాక్టర్ సి హెచ్ రమేష్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొనీ కార్యక్రమానికి వారి వంతు సహకారాన్ని అందించారు.

# పట్టణంలో ఏర్పడిన గుంతల రోడ్లను మరమ్మతులు చేయాలి

## సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ డిమాండ్

### పార్వతీపురంలో రాస్తా రోఖోతో నిరసన

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పార్వతీపురం పట్టణ ప్రధాన రహదారులలో ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయని, వాటివలన వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్వతీపురం స్థానిక రాయగడ రోడ్డు చివరన ఏర్పడిన ప్రమాదకర రోడ్లను పరిశీలించారు. అనంతరం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానికులతో రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ పట్టణ ప్రధాన రోడ్లు బెలగం చివర నుండి రాయగడ రోడ్డు చివరి వరకు, అలాగే బైపాస్ రోడ్డు, కొత్తవలస రోడ్లు చాలా అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కేంద్రం రోడ్లపై కనీసం దృష్టి సారించకపోవడం అన్యాయమని మండిపడ్డారు. రోడ్ల మరమ్మతులకై ప్రభుత్వం కేటాయించే నిధులు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని, ఆచరణలో శూన్యమని అన్నారు. కేవలం మంత్రుల పర్యటనలో మాత్రమే అధికారులు కొండ బూడిదలను వేసి చేతులు దులిపేసుకుంటున్నారని, దానివలన వాతావరణ కాలుష్యం ఏర్పడి



పాదచారులు అనారోగ్య బారిన పడే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. చిన్న పాటి రోడ్ల మరమ్మతులను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడంతో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా మరింత ప్రమాదకరంగా మారాయని వెంటనే వాటిని మరమ్మతులు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బంకురు సూరిబాబు, నాగరాజు, రాంబాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ప్రజలకు నిత్యం ఏదో ఒక రూపంలో సహా యపడే ఎమ్మెల్యే బేబినాయన కొందరు ప్రజ ల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బేబినాయన శుక్రవారం బొబ్బిలి కోటలో బొబ్బిలి మండలం చింతా డ గ్రామానికి చెందిన ఉర్లాపు రవి కి రూ.40 వేలు, రామభద్రపురం మండలం సీఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు తారాపురం గ్రామానికి కొంపంగి చరణ్ తేజ రూ.40వేలు విలువైన చెక్కులను లబ్ధిదా రులు ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు..

# పత్తి, కూరగాయల పంట నష్టాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

## ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాసు డిమాండ్

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి, రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాసు డిమాండ్ చేశారు. శుక్రవారం పార్వతీపురం, కొమరాడ మండల ప్రాంతాలలో గల జిఎంఆర్సి గ్రామాలైన నిమ్మలపాడు, బెతలపాడు, బట్టలభద్ర, దలైపేట, గుంపు, రాయపురం గ్రామాల్లో ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఉపేంద్ర, నాయకులు దత్తి పురుషోత్తంతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బంటు దాసు మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో పత్తి చాలా విస్తీర్ణంగా రైతులు వేయడం జరిగిందని, సుమారు ఒక మూడు నాలుగు వందల ఎకరాలు వరకు ఉంటుందని తెలిపారు. పత్తి చేతికి వచ్చే సమయంలో తుఫాను కారణంగా పూర్తిగా పత్తి రంగు మారిపోయి గింజ మొలకెత్తే పరిస్థితి వచ్చిందనీ, అలాగే పండవలసిన పత్తి కాయలు నల్లగా రంగు మారిపోయి పత్తి బయటికి రాకుండా పోయిందని పేర్కొన్నారు. నష్టానికి గురైన పత్తి పంట మొత్తం రైతుల అంచనా ప్రకారం ఒక ఎకరానికి పెట్టుబడి ముప్ఫై నుంచి నలబై వేల రూపాయల వరకు పోతా ఉందని, అదే పంట దిగుబడికి వస్తే సుమారు డబ్బే వేల నుంచి లక్ష రూపాయల వరకు రైతులకు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఇంత పెద్ద ఆర్థిక నష్టం వలన రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ పత్తిని వెంటనే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వాళ్లు రంగుమారినా, మొలకెత్తిన పత్తి మొత్తాన్ని కొనుగోలు చేపట్టాలని, ప్రభుత్వం ఆ దిశగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కూరగాయల పంటలు కూడా నష్టానికి



గురయ్యాయని, ముఖ్యంగా క్యాబేజీ పంట మొత్తం కూడా నాట్లు వేసి పక్వానికి వచ్చిన క్రమంలో తుఫాన్ కారణంగా పూర్తిగా పంట నష్టం వాటిలిందని అన్నారు. నారాయణపురం గ్రామంలో కూరగాయలు పండించే రైతులు లబోదిబోమంటున్నారని, అలాగే కల్లికోట, బిత్తరపాడు రైతుల పరిస్థితి ఇదేనని తెలిపారు. పంట ఎకరాకు సుమారుగా ముప్ఫై నుంచి నలబై వేల రూపాయల వరకు పంట పెట్టుబడి అయిందని, రాబడి సుమారుగా రెండు లక్షలు దాటే పరిస్థితి ఉందని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతాంగానికి మెయిల్ చేయడం కోసం ఎంయూమినేషన్ సకాలంలో చేయాలని, హార్టికల్చర్, అగ్రికల్చర్ అలాగే రెవెన్యూ అధికారులు నిష్పక్షపాతంగా అంచనా వేసి ఆయా వివరాలను గ్రామ సచివాలయాల్లో ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పార్శిల్ కౌంటర్ బాధితులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బోనెల....





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
మన్యం జిల్లా పార్వతీపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పార్శిల్ కౌంటర్ వద్ద అక్టోబ రు 19న దీపావళి సామగ్రి పేలుడు చోటు చేసుకున్న ఘటనలో బాధితులకు ప్రభు త్వం అందించిన సాయం చెక్కులను ఎమ్మె ల్యే బోనెల విజయ్ చంద్ర శుక్రవారం పంపిణీ చేశారు. ఈ దుర్ఘటనలో గాయపడి, వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల కు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అండగా నిలిచిన సంగతి తెలిసిందే. విజయవాడ ప్రత్యేకంగా వెల్లిన ఎమ్మెల్యే, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును కలిసి బాధితుల పరిస్థితిని వివరించి ఆర్థిక సాయం మంజూ రు చేయించారు. అలాగే రాష్ట్ర రవాణా శాఖా మంత్రి ఎం.రామ్ ప్రసాద్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించి పరిస్థితిని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన రవాణా శాఖ అధికారులు రూ.9.75 లక్షలను సత్వర సాయంగా విడుదల చేశారు. శుక్రవారం బాదితులు రెడ్డి రమేష్ కు 5 లక్షలు, కె. రమేష్ కు 4 లక్షలు, డ్రైవరు టి.రవికి 50 వేలు,బి. సుందర్రావు రిక్షా కార్మికుడు 25 వేలు వారి ఇళ్లకు వెళ్లి ఆర్థిక సాయం చెక్కులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బోనెల విజయ్ చంద్ర బాదితులతో మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నా రు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లా డుతూ తమ కష్టాలను గుర్తించి వెంటనే పరిహారం అందించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు జీవితాంతం రుణపడి ఉంటామని బాధితు లు తెలిపారు. ప్రజల కష్టాలు తెలిసిన ఎమ్మె ల్యే చల్లగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తో పాటు ఆర్టీసీ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు .

## మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్య పోరాటాలు నిర్వహించాలని కార్మికుల లోకానికి పిలుపు-జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చైతన్యం చేసి అగ్ర భాగాన నిలబడి బ్రిటిష్ వారిని తరిమికొట్టడంలో కీలక పోరాట భూమిక పోషించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాసరావు అన్నారు .ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న ఏర్పడిందని ఇప్పుడు 106వ ఆవిర్భా వ దినోత్సవాన్ని బొబ్బిలిలో జెండా మహల్ సెంటర్ లో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా బ్రిటిష్ కాలంలో కార్మికుల చేత రోజుకు సుమారు 15 గంటలు పని




చేయించుకుని వారి శ్రమను దోచుకున్న బ్రిటిష్ వారి విధానాలను అవలంబిస్తూ కార్మికుల శ్రమని కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేయడానికి తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వత్తాసు పలకడం వర్గాన్ని మోసం చేయడమే అన్నారు. జిల్లాలో జూట్ మిల్లులు. ఫెర్రోయెల్లోస్ కంపెనీలు మూతపడడం వలన వేలాది మంది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని. ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సరైన పరిశ్రమలు లేక ఎంతో నైపుణ్యత కలిగిన నిరుద్యోగ యువత బతుకు తెరువు కోసం ఇతర దేశాలకు వలస పోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఎనిమిది గంటల పని దినాలానే కొనసాగించాలని నేను యెడల ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. ఏఐటీయూసీ పట్టణ నాయకులు వై బాబ్జి. సూరి. సత్యనారాయణ. రామారావు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ బి రవికుమార్. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత మత్స్యకారులకు సహాయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విప్

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిత్యావసర సరుకుల పంపిణీ.



నందిగామ,ఎల్లో సింగం

తుఫాను ప్రభావంతో నందిగామ పట్టణం 17వ వార్డులో అకాల వర్షాలు,వరదల కారణంగా పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న మత్స్యకార కుటుంబాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరఫున ఆహార సహాయాన్ని అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వార్డు కౌన్సిలర్లు, స్థానిక అధికారులు, కూటమి నేతలతో కలిసి 100 మంది వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లలో వంట నూనె, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు మరియు 50 కేజీల బియ్యం బ్యాగు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, “ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది. వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు మేము ముందుంటాం,” అని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులు ఈ సహాయాన్ని స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ చర్య ప్రజలలో భద్రతా భావనను కలిగించడమే కాక, ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబించింది.

# వరద బాధితులు, మత్స్యకారులకు నిత్యావసర కిట్లు,

## ఆర్థిక సహాయం పంపిణీ.చేసిన.ప్రభుత్వ విప్,



చందర్లపాడు ఎల్లో సింగం రిపోర్టార్

మండలంలో ఏటూరు గ్రామంలో తుఫాను ప్రభావంతో ఏర్పడిన వరదల కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. పలు కుటుంబాలు తమ ఇళ్లను వదిలి పునరావాస కేంద్రాలలో తలదాచుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మరియు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఏటూరు గ్రామాన్ని సందర్శించి వరద ప్రభావిత కుటుంబాలు మరియు మత్స్యకారులతో సంభాషించారు.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలకు పంచదార, వంట నూనె, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, 25 కేజీల బియ్యం సంచులు అందజేయగా, మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం సంచులు పంపిణీ చేశారు. అలాగే పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న వారికి ప్రతి కుటుంబానికి వెయ్యి రూపాయల చొప్పున మొత్తం 17 వేల రూపాయల నగదు సహాయం కూడా ఎమ్మెల్యే స్వయంగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటుంది. ఎవరూ ఆకలితో ఉండకుండా, అవసరమైన నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకున్నాము. ప్రతి కుటుంబం తిరిగి సాధారణ జీవితానికి చేరుకునే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది,” అని తెలిపారు.అధికారులను ఆమె పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్యసదుపాయాలు, విద్యుత్ మరియు పారిశుద్ధ్య సేవలను నిరంతరం పర్యవేక్షించమని తెలియజేశారు.గ్రామ ప్రజలు మరియు మత్స్యకారులు ఈ సహాయానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మరియు స్థానిక అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రీయ ఏక్తా దివాస్ (రన్ ఫర్ యూనిటీ )

## ఏక్తా దివాస్ వేడుకల్లో పాల్గొన్న ... చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య

## యూనిటీ రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన... ఎమ్మెల్యే కొండయ్య



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల చివరి రోజు సంధర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జాతీయ సమైక్యతను చాటుతూ చీరాల పోలీసులు యూనిటీ రన్ ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ సంధర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు సివిల్ , ఎఆర్, ఎపిఎస్పీ, హెూంగార్డులు, క్రీడాకారులు, ఎన్ సి సి విద్యార్థులు ఏక్తారన్ లో పాల్గొన్నారు. అనంతరం ఈ ఐక్యతా పరుగు వాడరేవు కీర్తి వారి పాలెం జంక్షన్ నుండి నుండి ప్రారంభమై న్యూ హైవేలో పెండింగ్ పాయింట్ మస్తాన్ రెడ్డి గెస్ట్ హౌస్ కూడలి వరకు కొనసాగింది. ఈ యూనిటి రన్ లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన క్రీడాకారులకు చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు బహుమతులను అందజేశారుఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 న జాతీయ ఐక్యతా దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్ జరుపుకుంటారన్నారు. పటేల్ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో ఆయన చేసిన కృషి గురించి అవగాహన కల్పించడమే ఈ వేడుక యొక్క ప్రధాన లక్ష్యమన్నారు.భద్రత, సమగ్రత పరంగా అందరం కలిసి దేశాన్ని రక్షించుకుంటామని అక్టోబర్ 31 ని ఐక్యతా దినంగా జరుపుకుంటున్నామన్నారు. దేశ సమైక్యతను, ఐక్యమత్యాన్ని కాపాడాతామని ఈ సందేశాన్ని అందరికి తెలియజేసే విధంగా అందరూ పెద్ద సంఖ్యలో యూనిటీ రన్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. దేశం యొక్క ఐక్యత , సమగ్రత, భద్రతను కాపాడడానికి నన్ను నేను అంకితం చేసుకుంటానని నా తోటి వారందరిలో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. పటేల్ దార్శనికత మరియు చర్యల వల్ల సాధ్యమైన నా దేశం యొక్క ఏకీకరణ స్ఫూర్తితో నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. నా దేశం యొక్క అంతర్గత భద్రతను నిర్ధారించడానికి నా స్వంత సహకారం అందించాలని నేను నిర్ణయించుకున్నానని ఈ పై ప్రతిజ్ఞ ను ఎమ్మెల్యే గారు అందరికి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పి గారు చీరాల పట్టణ రూరల్ సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, సివిల్ , ఎఆర్, ఎపిఎస్పీ, హెూంగార్డులు, క్రీడాకారులు, %చీజజ% విద్యార్థులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం ఎల్లో సింగం

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ బ్యారెక్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ , పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు తో పాటు పాల్గొన్న విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు . ఈ సందర్భంగా పోలీస్ బ్యారెక్స్ వద్ద గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు, అనంతరం ఐక్యతా ర్యాలీను పోలీస్ బ్యారెక్స్ నుండి ప్రారంభించి పట్టంలో గల బాలాజీ జంక్షన్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి , బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ రాజేష్ వర్మ పాల్గొన్నారు.



విజయనగర్మ్ల సింగం న్యూస్

విజయనగరం పట్టణం 38వ డివిజన్ గోకపేట లో గోడ కూలడం వలన రెయ్యి సన్యాసమ్మ (74 సంవత్సరాలు) అనే మహిళ మరణించారు, విషయం తెలుసుకుని ఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి పరిశీలించిన విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు . అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులతో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడి, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

# వైసీపీ కు షాక్... టీడీపీ లోకి చేరిక ....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన 63 కుటుంబాలు మరియు ఒక వార్డు మెంబరు వైసీపీని వీడి టీడీపీ లోకి చేరారు. కోమటిపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ప్రెసిడెంట్ మరియు మాజీ కోఆపరేటివ్ ప్రెసిడెంట్ ఆవాల తిరుపతి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు, 4వ వార్డు మెంబరు వెలమల పెదఅప్పలనాయుడు కోమటిపల్లి రెల్లివీధికి చెందిన 53 కుటుంబా లు గొట్టాపు సత్యనారాయణ మరియు గ్రామ టీడీపీ పెద్దల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బేబినాయన సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ లోకి చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బేబినాయన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భం గా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తు న్న కృషి మరియు ఎమ్మెల్యే బేబినాయన నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి చూసి తమను టీడీపీ వైపు ఆకర్షించిందని వారు అన్నారు..

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఉత్సవాలు పక్కాగా ఏర్పాటు చేయాలి..

## రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్




రంపచోడవరం (మారేడుమిల్లి) (ఎల్లో సింగం ప్రతినిధి):
శనివారం మారేడుమిల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో ఉద్భావ్ కల్చరల్ అండ్ లెటరరి పెస్ట్, కళా ఉత్సవ్ 2025 ఏర్పాట్లను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ నవంబర్ మూడో తారీకు నుండి 5 వ తారీఖు వరకు మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉద్భవ్, కల్చరల్ అండ్ లెటరరి పెస్ట్ కళా ఉత్సవం 2025 కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరవుతారని ఆయన తెలిపారు. విద్యార్థులతో కల్చరల్ ఆక్టివిటీస్ గిరిజన గ్రూప్ డాన్స్ లు, గ్రూప్ సాంగ్స్, గిరిజన తెగల వాయిద్యాలు తదితరవి విద్యార్థులు ప్రదర్శిస్తారని ఆయన తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఒక్కొక్క ఈవెంట్స్ కు సంబంధించిన ఏర్పాట్లను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఏర్పాట్లపై సూచనలు సలహాలు సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ ఏర్పాట్లపై ఏమైనా సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్, అడిషనల్ డియం%డ% హెచ్ఓ పి. సరిత,ఎంపీడీవోలు ఎం.బాపన్న దొర,కుమార్,మండల విద్యాశాఖ అధికారి ముత్యాలరావు, తహ సిల్దార్ బాలాజీ, ఆర్ ఐ ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ సహాయ నిధిని పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల

## తుఫాన్ రిలీఫ్ క్యాంపుల్లో తాత్కాలికంగా ఆశ్రయం పొందిన ప్రతి కుటుంబానికి రూ.3,000/- ప్రత్యేక సహాయం

## 49 కుటుంబాలకు నగదు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి,



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి అక్టోబర్ 31:-
శృంగవరపుకోట నియోజకవర్గం లక్కవరపుకోట మండలం లక్కవరపుకోట గ్రామంలో గల 49 మంది తుఫాన్ ప్రభావిత బాధిత కుటుంబాలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం తుఫాన్ సహాయనిది పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శృంగవరపుకోట శాసనసభ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి తన చేతుల మీదుగా నగదు పంపిణీ చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ఉచితంగా అవసరమైన నిత్యావసర వస్తువులు మరియు 3000రూపాయలు నగదు అందించడం జరిగిందని ఈ సహాయం కేవలం తుఫాన్ ప్రభావిత కుటుంబాలు, రిలీఫ్ క్యాంప్‌లలో ఉన్నవారికి మరియు జీవనోపాధి దెబ్బతిన్న మత్స్యకారులకు మాత్రమే అందిస్తుందని అన్నారు ఇది చేతల ప్రభుత్వమే గాని మాటల ప్రభుత్వం కాదని తుఫాన్ బాధితులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదుకుంటామన్న ప్రకారంగా తక్షణ సహాయం అందించే మాటలు నిలబెట్టుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీను, ఎమ్మార్వో శ్రీనివాసరావు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...లి

# గరికిచినేపల్లి సమన్వయ కమిటీ సమావేశం ప్రజలకు మరింత దగ్గరగా ఉందాం




కుప్పం, అక్టోబర్ 30/ఏల్లో సింగం
ఈరోజు కుప్పం మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ అధ్యక్షతన, గరిగచినేపల్లి పంచాయతి సమన్వయ కమిటి సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంను %ూా××జ% డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ... "రాబోయే స్థానిక ఎన్నికలకు, అభ్యర్థుల ప్రకటనకు ముందు, మెజారిటీ పంచాయతి సమన్వయకమిటి సభ్యుల అభిప్రాయాలు ,వారి తీర్మానాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, పంచాయతీ సమన్వయ కమిటీ తీర్మానం మేరకే తుది నిర్ణయం వుంటుందని, పంచాయతీ సమన్వయ కమిటి చాలా కీలకం అని తెలిపారు.వారి వారి గ్రామాల్లో పార్టీ బలోపేతం నకు, స్థానికంగా ఉన్న పంచాయతీ సమన్వయ కమిటి సభ్యులు కృషి చేయాలని కోరారు.మండల పార్టీ అధ్యక్షులు రాజ్ గోపాల్ మాట్లాడుతూ అందరూ సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు.టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు వన్ సైడ్ గా జరగాలని ఆ విధంగా అందరూ పని చేయాలని తెలిపారుఅనంతరం నాయకులు అందరూ కలిసి, నూతనంగా నిర్మించిన, కాకిమడుగు రైతు వెంకటేష్ గారి గోకులం షెడ్ కు పూజలు చేసి,ప్రారంభించారుఈకార్యక్రమంలో కడా సభ్యులు రామచంద్ర, రెస్కో డైరెక్టర్ మురళి, క్లష్టర్ ఇన్చార్జి,హైదర్ వలి,జెకె.సంతోష్, మణి, బగిడి వెంకటేష్, కనకరాజు,స్థానిక యూనిట్ ఇన్చార్జి చంద్ర, పార్టీ అధ్యక్షులు నరసింహులు, డీలర్ వెంకటేష్, పుల్లయ్య, శ్రీనివాసులు బూత్ ఇన్చార్జి లు శశి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు ఎల్లో సింగం రిపోర్టార్
మండలం పొక్కునూరు గ్రామంలో శుక్రవారం నాడు ఇటీవల కాలంలో ఇటీవల కాలంలో తెదేపా నేత పేట నరసింహారావు కుమారుడి వివాహ వేడుక జరుగగా కూటమినేతలో మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగృహంలో నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

# ప్రభుత్వ ఆసుపత్రి వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన త్రిలోక్ భాగ్యలక్ష్మి కూటమి నాయకుడు




కుప్పం అక్టోబర్ 31/ఏల్లో సింగం
కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి వైస్ చైర్మన్‌గా శ్రీమతి త్రిలోక్ భాగ్యలక్ష్మి మరియు కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధి, సేవల మెరుగుదల దిశగా కృషి చేస్తామని తెలిపారు
ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ శ్రీ పి.ఎస్. మునిరత్నం పీఎంకే యూడీఏ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ఏఎంసీ మార్కెట్ చైర్మన్ శ్రీ జి.ఎం. రాజు పాల్గొని, కొత్త వైస్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# దేశ ఐక్యతాయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్....

## కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
స్వతంత్ర భారత దేశ సమైక్యతా యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభా య్ పటేల్ అని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. శుక్రవారం కారుణ్య ఫౌండేషన్ కార్యాలయంలో వల్లభాయ్ ప టేల్ 150 జయంతి నేపథ్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని కారుణ్య కార్యద ర్శి సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ నిర్వహించా రు.ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సం దర్భంగా జె సి రాజు మాట్లాడుతూ భారత దేశ ఉక్కు మనిషిగా ఖ్యాతి గాంచిన పటేల్ దేశభక్తికి పట్టుదలకు నిదర్శనమని అన్నా రు,మొదటి హెూమ్ మంత్రిగా స్వదేశీ సంస్థా నాలను విలీనం చేసి దేశ సమైక్యత రూపశి ల్పిగా,ఐక్యతకు చిహ్నంగా నిలిచారన్నారు. సర్దార్ పటేల్ జీవితం ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య సభ్యులు జి సి హెచ్ జి శర్మ, ఏ చిన్నారావు, కె రామకృష్ణ, పి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# భవితకేంద్రంలో దివ్యాంగులకు ఫిజియోథెరపీ



వంగరాజాంఎల్లోసింగం
దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ మానసిక ఉల్లాసానికిఎంతోఉపయోగం మని ఎంఈఓ 1 వెంకట్రావు అన్నారు.వంగర భవితమండల కేంద్రం లో వివి ద గ్రామాల నుండి వచ్చినదివ్యాంగపిల్లలకు శుక్రవారం ఫిజియోథెరపీ కంట సందీప్ ఫిజియోథెరపీ చేశారు ఈ కార్యక్రమంలో వంగర ఎంఈఓ 2 కూర్మినాయుడు సంగోజి లక్ష్మనాయుడు పిల్లలతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూకబ్జాలు, లిక్కర్, రేషన్ మాఫియాలకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

**-వ్యవసాయం, రైతుల గురించి మీరు మాట్లాడితే నవ్వుతారు**
**-వైసీపీ నేత అనంత వెంకట్రామిరెడ్డికి అర్బన్ టీడీపీ నేతల కౌంటర్**
**-మీతో పాటు మీకుటుంబ సభ్యులకు అన్ని ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయ్**
**-దమ్ముంటే వాటి వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్**

భూకబ్జాలకు, లిక్కర్, రేషన్ మాఫియాలకు వైసీపీ నాయకులే బ్రాండ్ అంబాసిడర్లని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు కౌంటర్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటిపై అనంత చేసిన వ్యాఖ్యల మీద వారు.. అర్బన్ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు తదితరులు మాట్లాడుతూ జగన్ రెడ్డి గత ఐదేళ్లలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయకుండా.. ఏసీ కార్లలో తిరిగారని విమర్శలు చేశారు. ఎక్కడ విపత్తులు వచ్చినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడ ఉంటూ సమర్ధవంతంగా నష్ట నివారణకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన మీరు అనంతపురం నగరానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవాకు నీరు తీసుకొచ్చారని.. 20 ఏళ్లుగా నీరు చూడని ప్రాంతాల్లో కూడా ఇప్పుడు పంటలు పండించే పరిస్థితి ఉందన్నారు. తాడిపత్రి, రాయదుర్గం వంటి ప్రాంతాలకు నీరందుతోందంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. కబ్జాలకు, కల్తీలకు మీరే బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శలు చేశారు. మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు ఎన్ని ఆస్తులు ఉన్నాయో బయటపెట్టాలన్నారు. మీరు బెల్ట్ షాపులు నడిపింది నిజం కాదా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తోందని కోటి సంతకాలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మీరు ఇంత స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు క్రమశిక్షణ కల్గిన పాలన వలనేనని స్పష్టం చేశారు. మీ ప్రభుత్వ హయాంలో మేము వారంలో మూడు రోజుల పాటు పోలీస్ స్టేషన్లోనే గడపాల్సి వచ్చేదన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని.. ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. రైతుల గురించి మాట్లాడే అర్హత మీకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం వల్లనే అనంతపురం జిల్లా హార్టికల్చర్ హబ్ గా మారిందన్నారు. హంద్రీనీవా ద్వారా వేలాది ఎకరాలకు నీరు అందిస్తున్న ఘనత ముఖ్యమైన చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందన్నారు. గత ఐదేళ్లలో నగరంలో ఎన్ని కబ్జాలు చేశారో మీ కుటుంబ సభ్యులకు ఎన్ని ఎకరాల ఆస్తులు ఉన్నాయన్నది బహిర్గతం చేయాలన్నారు. పేదలకు ఇచ్చే డిసి ల్యాండ్లను మీరు ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. మీ ఇంటి పక్కన ఎకరా భూమి కావాలని పేదలకు ఇచ్చే డిసి ల్యాండ్లను మీరు ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. మీ ఇంటి పక్కన ఎకరా భూమి కావాలనివస్తే దాంట్లో 30 సెంట్లు మా పేరు మీద రాస్తే.. అప్రూవల్ లో వచ్చేలా చూస్తామని బేరం పెట్టింది మీరుకాదా అని నిలదీశారు. మద్యం గురించి మాట్లాడుతున్న అనంత వెంకట్రామిరెడ్డి.. వారి పాలనలో మహిళల తాళిబొట్లు తెంచిన సంగతులు మర్చిపోయారా అని ప్రశ్నించారు. మీ వియ్యంకుడు



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమ మద్యం ద్వారా కోట్లు సంపాదించారన్నది బయటపడిందన్నారు. గత ఐదేళ్లలో ఏ రోజైనా అనంతపురం సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడారా అని నిలదీశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తొలి అసెంబ్లీలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డ్ సమస్యల గురించి మాట్లాడి వాటిని కార్యరూపంలోకి తీసుకొచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరుగుతోందని.. అది చూసి కడుపుమంటతో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతున్నారన్నారు. లిక్కర్, రేషన్ గురించి మాట్లాడే అర్హత ఉందా లేదా అని ఒకసారి మీరే ఆలోచించుకోవాలన్నారు. రైతుల గురించి మాట్లాడుతున్న వారు ధరల స్థిరీకరణ నిధి అంటూ ఎన్నికల ముందు ప్రచారం చేసుకొని.. అధికారంలోకి వచ్చాక ఒక్కరోజైనా దాని గురించి ఆలోచించారా అని నిలదీశారు. మీ పాలనలో డ్రిప్పు పై సబ్సిడీ ఎత్తివేస్తే అప్పుడు మీరు ఎక్కడికిపోయారని ప్రశ్నించారు. లిక్కర్ మాఫియా నాయకుడు జగన్ రెడ్డి అని మీ పాలనలో నాసిరకం మద్యంతో ఎంతోమందిని పొట్టన పెట్టుకున్నారన్నారు. మీరు అవలంభిస్తున్న విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు రద్దుచేసి అన్ని రకాల బ్రాండ్లను విక్రయించేలా చేశారన్నారు. అనంతపురం రాజకీయాల్లోకి ఎవరు వచ్చిన వారిపై బురద చల్లడం, కుట్రలు చేయడం మీకు అలవాటైందన్నారు. మర్రిచెట్టులా వ్యాపించి దాని కింద ఎవరు ఎదగకూడదన్న దోరణి మీదన్నారు. అందుకే ఎమ్మెల్యే దగ్గుపాటి పై అనవసర విమర్శలు చేస్తున్నారన్నారు. మీ హయాంలో ఎన్ని భూకబ్జాలు జరిగాయో.. మీ కుటుంబ సభ్యులకు ఎన్ని ఆస్తులు ఉన్నాయో ఒకసారి లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహాలను 2014 నుంచి 19 మధ్యలో కాలంలో దాదాపుగా పూర్తి చేస్తే వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా నాశనం చేశారన్నారు. జగనన్న లేఔట్లలో ఒక్కరికైనా ఇల్లు ఇచ్చారా అని నిలదీశారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మీ వయసుకు తగిన విధంగా మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ నాయకురాళ్లు కంతాదేవి, దలవాయి రమాదేవి, టిడిపి నాయకులు ఎన్బికె నారాయణస్వామి, వడ్డే వెంకటేష్, రామలింగం, చెరుకూరి సుధాకర్, ఎస్సీ సెల్ నాయకులు నాగార్జున, శివ, ఎస్టీ సెల్ నాయకులు జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## ఎస్.కోట నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావంతో 718.95 ఎకరాల్లో మేర పంట నష్టం - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**-ఎమ్మెల్యే కు నివేదిక అందించిన వ్యవసాయ శాఖ అధికారులు.**
**-రైతులను ఆదుకుంటామన్న ఎమ్మెల్యే కోళ్ల**

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

ఎస్.కోట నియోజకవర్గం ఎల్కోట మండలంలో గల టిడిపి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో గల ఐదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం ఎమ్మెల్యే కోళ్లను కలిసి తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో మొత్తం 718.95 ఎకరాల్లో పంట నీటమునిగిందని జామి మండలంలో 20 గ్రామాల్లో 335 మంది రైతులకు సంబందించి 412 ఎకరాలు,కొత్తవలస మండలంలో 19 గ్రామాల్లో 146 మంది రైతులకు సంబందించి 90.2 ఎకరాలు,ఎల్.కోట లో 16 గ్రామాల్లో 137 మంది రైతులకు గాను 66.25 ఎకరాలు, ఎస్.కోట లో 10 గ్రామాల్లో 98 మంది రైతులకు గాను 70.5 ఎకరాలు,వేపాడ ఏడు గ్రామాల్లో 69 రైతులకు గాను 80 ఎకరాలు. నీట మునిగినట్లు ఎస్.కోట శాసన సభ సభ్యురాలు కోళ్ల లలిత కుమారికి తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోళ్ల వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి రైతుల సమస్యను తీసుకువెళ్లి రైతులును ఆదుకునేందుకు సతవిధాల ప్రయత్నిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చౌక్కాకుల మల్లునాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, నక్కరాజు చినరాము, పవన్,ఎల్.కోట ఏఈ హరి కృష్ణ, కొత్తవలస ఏఈ రామ ప్రసాద్ మరియు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు...లి





ఇచ్ఛాపురంలో శ్రీ దక్కత. గోపీనాథ్ రెడ్డి గారి అమ్మాయి నిశ్చితార్థంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ గౌరవనీయులు డాక్టర్ శ్రీ బెందాళం.అశోక్ బాబు గారు మరియు కూటమి నాయకులతో పాల్గొని మరియు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న శ్రీకాకుళంజిల్లా పార్లమెంటరీ తెలుగుమహిళ ప్రధానకార్యదర్శి మరియు కౌన్సిలర్ ఆశి.లీలారాణి.

## చేనేత కార్మికులకు ప్రభుత్వం నిత్యావసర సరకులు

రాజాం ఎల్లో సింగం



వీవర్సు సొసైటీ పరిధిలోని మగ్గం నేస్తున్న చేనేత కార్మికులకు తుఫాన్ సహాయక కార్యక్రమాల్లో భాగంగా అధికారులు నిత్యావసర సరకులు అందజేసినట్టు సొసైటీ మేనేజర్ అప్పారావు తెలి పారు. రాజాం, లింగాలవలస బొద్దూరు గ్రామాల్లోని చేనేత కార్మికులకు నిత్యావసరాలు అందాయన్నారు. - 236 మంది చేనేత కార్మికులకు నిత్యావసరాలు పంపిణీరాజాం మండలంలోని వివిధ గ్రామాల్లోని 236 మంది చేనేత కార్మికులకు డీలర్ల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసినట్లు సి ఎస్ టిఅనంత కుమార్ తెలిపారు. ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం1 కిలో పంచదార, 1 కిలో ఉల్లిపాయలు, 1 కిలో బంగాళాదుంపలు, 1 లీటర్ ఆయిల్, 1 కిలో కందిపప్పు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## తోటపల్లి బోటు షికారు ఏర్పాటుపై సమీక్షించిన జేసీ



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

తోటపల్లి ఉద్యానవన పార్కులో బోటు షికారు ఏర్పాటుపై జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో శుక్రవారం ఆయన ఛాంబ రులో సమీక్షించారు. ఇప్పటికే పార్కును అభివృద్ధి చేసి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగింది. పర్యాటకులను మరింత ఆకర్శించేలా బోట్ షికారు ఏర్పాటు కొరకు ఏపీ టూరిజం బోట్ కంట్రోల్ రూమ్ యూనిట్ మేనేజర్, విశాఖపట్నం మరియు ఋషికొండ ఏఈలతో జేసీ మాట్లాడారు. బోట్ షికారు పునః ప్రారంభానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఐటీడిఏ ఏపీఓ ఏ.మురళీధర్, టూరిజం బోట్ కంట్రోల్ రూమ్ యూనిట్ మేనేజర్, ఋషికొండ ఏఈ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోగిలతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డు కనిపించట్లేదా.

**-కనిపించినా....కనిపించనట్టు వ్యవహరిస్తున్నారా**

**-కోగిలతోట గ్రామ పంచాయతీ కార్యదర్శి మండిపడ్డ గ్రామ ప్రజలు ఎమ్మార్పీఎస్ నాయకులు**

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

హొళగుంద మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో స్థానిక బస్టాండు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ఉన్న రోడ్డంతా గుంతలమయం... వర్షం వస్తే చాలు అంతా బురదమయం.. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆ రోడ్డును చూసి పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి. ఏర్పడిన కూడా పంచాయతీ కార్యదర్శి గ్రామాన్ని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ గుంతలమయం, బురదమయంతో నిండిపోయిన ఆ రోడ్డు పంచాయతీ కార్యదర్శికి, పాలకులకు కనిపించట్లేదా. ప్రశ్నించారు పాఠశాలకు వెళ్లే దారికి సీసీ రోడ్డు వేయకపోలేదు సరే.... కనీసం మరమ్మత్తులు కూడా చేయించలేరా..?? వర్షాలు కురిసిన బురద మయంతో, గుంతల మయమైన దారిలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతూ, పాఠశాలకు వెళ్లే పరిస్థితి.. ఇలాంటి రోడ్ల పైన అధికారులు గానీ పాలకులు గానీ ఎందుకు దృష్టిసారించడం లేదనీ ఇలాంటి దారి మీదుగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రాణాల మీదకు తెచ్చుకోవాల్సిందేనా..?? ఇలాంటి రోడ్డుకు పాలకులు లేదా అధికారులు మరమ్మత్తులు చేపట్టి... మోక్షం కలిగించేది ఎన్నడు అని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఈ దారిని వెంటనే మరమ్మతులు చేయించి విద్యార్థుల విద్యాభ్యాసానికి కృషి చేయాలని కోగిలతోట



గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు కే గోవర్ధన్, ఇటీగాల్ వీరేష్, గ్రామస్తులు డిమాండ్ చేశారు..

# దేవరగట్టు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

**-ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

**-దేవరగట్టు ఆలయ చైర్మన్గా కురువ వీరనాగప్ప**

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

దేవరగట్టు ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది చైర్మన్ గా కురువ వీర నాగప్ప, వైస్ చైర్మన్ గా లోక్సత్తా నాయక్ ను ఎన్నుకోవడం జరిగిందని ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ తెలిపారు ముందుగా దేవరగట్టు మల్లేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా శుక్రవారం వైకుంఠం జ్యోతి వైకుంఠం శివప్రసాద్ ఆలయ కమిటీ చైర్మన్ వీరనాగప్ప లు మాట్లాడుతూ దేవరగట్టు ఆలయ చైర్మన్ గా ఈసారి నేరనికి నేరనికితాండ కొత్తపేట గ్రామాల దేవరగట్టు ఆలయ కమిటీ ని చైర్మన్గా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే గర్వతగ్గ విషయమని ఆలయ చైర్మన్ వీర నాగప్ప అన్నారు గత పాలనకు భిన్నంగా దేవరగట్టు ఆలయ అభివృద్ధికై నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆలూరు తేదాపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి ఆలయ ప్రధాన రహదారి కోసం దాదాపుగా కొన్ని రోజుల్లోనే కోటి రూపాయలు ప్రభుత్వం ద్వారా అందించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారిని నిర్మిస్తామని వైకుంఠం జ్యోతి తెలిపారు దేవరగట్టు లో భక్తులు వేసిన హుండీలో ప్రతి ఒక్క రూపాయి ఆలయ అభివృద్ధి కోసమే ఉపయోగించుకోవాలని సూచించారు దేవరగట్టు అభివృద్ధి కోసం తన వంతుగా తన కుటుంబం కూడా సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు అలాగే దేవరగట్టులో త్రాగునీరు కమిటీ హాల్ భక్తులకు అవసరమయ్యే వసతులు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ చర్చించి త్వరలోనే ఆ పనులు కూడా చేపడతామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ పురోహితులు పూజారులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈ బిజీ గోవింద్ గౌడ్ ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ బిలేకల్ వెంకటేష్, యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య జెకె.రహిమాన్, వలి భాషా వీరన్నగౌడ్ సిబిఎన్ ఆర్మీ మోయిన్ దొడ్డి తిక్కస్వామి మల్లికార్జున మూడు గ్రాముల ప్రజలు తమ తాలూకా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఏజెన్సీలో మొంథా తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను, పంటలను సర్వే చేసి నివేదిక సమర్పించాలి...

### రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్

దేవీపట్నం అక్టోబర్ 31(ఎల్లో సింగం ప్రతినిధి):

శుక్రవారం సాయంకాలం రంపచోడవరం మండలం గోపవరం, అదేవిధంగా దేవీ పట్టణ మండలంలోని పజ్జులాబాద్, ఇందుకూరుపేట గ్రామాలలో తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను అదేవిధంగా పంటలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను, వివిధ రకాలైన పంటలు దెబ్బతిన్న వాటిని సర్వే చేసి నివేదికలు సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను హెచ్చరికలతో ఎక్కడికక్కడ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాజెక్టు అధికారి వారి వెంట తహసిల్దార్లు పి. బాలాజీ, కె.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్రావు, ఎంపీడీవో సాల్మన్ రాజ్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కంచరాం హైస్కూల్ ఫిజిక్స్ ఉపాధ్యాయునికి అవార్డు పలువురి అభినందనలు

రాజాం, ఎల్లో సింగం



మండలంలోని కంచరాం జడ్పి హైస్కూల్: ఫిజిక్స్ ఉపాధ్యాయుడు పి. వేణుగోపాల్ కు కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ అవార్డు ఎ ప్రకటించింది. నవంబరు 9 న విశాఖలో జరుగనున్న కార్యక్రమంలో నిర్వాహకులు అందజేయనున్నారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో ఆయన చేస్తున్న కృషికి గాను ఈ అవార్డు దక్కింది ఈ సందర్భంగా హెచ్ఎం వివి వసంతకుమార్, స్కూల్ కార్యదర్శి మజ్జి మదన్ మోహన్, ఇతర ఉపాద్యాయులు, సిబ్బంది, గ్రామప్రజలు ఆయన్ను అభినందించారు.

# డాక్టర్ చీకటి బద్రి నారాయణ ను పరామర్శించిన ఎమ్మెల్యే



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీ పురంలో ప్రముఖ వైద్యుడు టీడీపీ నాయకులు చీకటి బద్రి నారాయణ ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుక్రవారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న డాక్టర్ బద్రినారాయణ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర, ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# గ్రామాల్లో డిప్యూటీ ఎంపిడిఓ పర్యటన



రాజాం ఎల్లో సింగం

మండలంలోని గడిముడిదాం గ్రామంలో డిప్యూటీ ఎంపిడిఓ వి.శ్రీనివాసరావు శుక్రవారం పర్యటించారు. పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ -పరిశీలించిన ఆయన మహిళలకు తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలని సచివాలయం సిబ్బందికి సూచించారు.
రాజయ్యపేట సచివాలయం సందర్శనతన పర్యటనలో భాగంగా రాజయ్యపేట సచివాలయం ను ఆయన సందర్శించారు. స్వామిత్వ పని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

# యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏ ఎం సి ఛైర్మెన్

కుప్పం (ఎల్లోసింగం)

కుప్పం మండలం ఊర్లఒబానపల్లి పంచా యతీ లో రైతులకు అవగాహన కార్యక్రమాలు జరిగింది ఈ కార్యక్రములో ఏ ఎం సి ఛైర్మెన్ రాజు మరియు వైస్ చైర్మన్ సరవణ,క్లస్టర్ ఇంచార్జి శ్రీనివాసులు, ex క్లస్టర్ మహేంద్ర బాబు,పార్టీ అధ్యక్షుడు బాబు,పవన్ కుమార్, కార్తిక్, సరవన, మరియు పంచాయితీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్ ను నిర్వహించిన మంత్రి సంధ్యారాణి...





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
సాలూరు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ%ఄ%శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తమ అర్జీలను సమర్పించగా, మంత్రికి అందిన వినతులను శ్రద్ధగా స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలో ప్రతి ఒక్కరి సమస్య వేగంగా పరిష్కరించేం దుకు అధికారులకు వెంటనే సూచనలు జారీ చేస్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని మంత్రివర్యులు స్పష్టం చేశారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు అంకితమైన ఎఐటియుసి

## ఘనంగా 106వ ఆవిర్భావ దినోత్సవం




పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
దేశంలోని అతి పురాతన కార్మిక సంఘాలలో ఒకటైన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్వతీపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్. కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఎఐటియుసి చరిత్రను, కార్మిక ఉద్యమంలో దాని ప్రాధాన్యతను వివరించారు. ఆర్.వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ దేశంలో కార్మికుల హక్కులు, వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలను కాపాడడంలో ఎఐటియుసి పోషించిన పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు.
ఎఐటియుసి ఆవిర్భావం 1920లో బాంబే (ప్రస్తుతం ముంబై)లో జరిగింది. అప్పటి నుండి భారతదేశంలోని కార్మిక ఉద్యమానికి అది ప్రధాన బలం. కేవలం పారిశ్రామిక వేతనాలకే కాకుండా, కార్మికులకు గౌరవప్రదమైన జీవనవిధానం కల్పించాలనే దిశగా ఎఐటియుసి నిరంతర పోరాటం చేస్తూ వస్తోందని కుమార్ అన్నారు."ప్రభుత్వాలు కార్మిక చట్టాలను బలహీనపరచే విధానాలు అవలంబిస్తున్నాయని, ప్రైవేటీకరణ, కాంట్రాక్టు విధానం వలన కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనిపై ఎఐటియుసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని" ఆయన హెచ్చరించారు.
ఇప్పటి పరిస్థితుల్లో ఎఐటియుసి వంటి సంస్థలు కార్మికులకు కేవలం ఉద్యమ శక్తిగా కాకుండా, సామాజిక రక్షణ వలయంగా కూడా మారుతున్నాయని, నిరుద్యోగం, తాత్కాలిక నియామకాలు, వేతన అసమానతలు వంటి సమస్యలు విస్తరిస్తున్న తరుణంలో ఎఐటియుసి పాత్ర మరింత కీలకం అవుతోందని, సమగ్రంగా చూస్తే పార్వతీపురం ఎఐటియుసి యూనిట్ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక జ్ఞాపక దినం మాత్రమే కాకుండా కొత్త ఉత్సాహం, కొత్త పోరాట దిశకు నాంది పలికే వేదికగా మార్చిందని కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సభ్యులు పాల్గొన్నారు.

# దేవీపట్నం మండల టీడీపీ అనుబంధ సంఘాల తెలుగు యువత అధ్యక్షులుగా

## జొన్నల శ్రీనివాస్ కుమార్, సెక్రటరీ గా చింతల సబ్బారావు (దొరబాబు)

దేవిపట్నం అక్టోబర్ 31(ఎల్లో సింగం ప్రతినిధి):
రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు దేవీపట్నం మండల అనుబంధ సంఘాల తెలుగు యువత కమిటీ సభ్యులను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఓ ప్రకటనలో తెలియజేశారు.అధ్యక్షునిగా జొన్నల శ్రీనివాస్ కుమార్ నియమితులయ్యారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన కార్యదర్శిగా చింతల సుబ్బారావు ఉపాధ్యక్షులుగా కారం వంశీకృష్ణ,కామిశెట్టి శ్రీను కార్యనిర్వాహక కార్యదర్శులుగా మట్ట వెంకటేష్, ఎంక వెంకటేశ్వరరావు, కుంజం తాతజీ దొర, కార్యదర్శులుగా కీర్తి పీటర్ జాన్, చిక్కాల వీరబాబు, కుర్ల శ్రీనివాస్, సభ్యులుగా నేరం రమేష్, మైలవరపు విజయ్, వంగూరు బాబురావు, కొమ్మన శ్రీను. నియమించామని తెలియజేశారు.ఈ నియామకాల పట్ల నూతనంగా నియమితులైన సభ్యులందరూ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా




శ్రీనివాస్ యాదవ్ గారికి, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు గారికి, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి గారికి, నియోజవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి, దేవీపట్నం మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు గారికి మండల నాయకులు అందరికి కూడా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. అంతేకాకుండా టిడిపి పార్టీకి మరియు మాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని మరియు పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకొని వెళ్తు అందరికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో హడక్ కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు ముండ్రు మధుసూదన్ రావు,తైలం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,కొండ్ల చిన్న కొండారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జొన్నల రాంబాబు(నాని),ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,కేశవరపు చంద్ర కుమార్(పండు),మాజీ తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అరకు పార్లమెంటు బీసీ ఉపాధ్యక్షులు ముచ్చు నాగేశ్వరరావు,అడబాల వీరభద్రరావు, మండల బీసీ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు,సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, పేరుగాని ఏసు,ఈత శివాజీ, కాసాని వెంకటేశ్వరరావు, మట్ట నరసింహమూర్తి(కాపు), కొత్తపల్లి సత్యనారాయణ, కారం పోచమ్మ, పుట్టపల్లి మల్లేష్,కర్రి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్...

## రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్

**150 వ జయంతిని పురస్కరించుకొని వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**



రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):
శుక్ర వారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ప్రాజెక్ట్ అధికారి వారితో పాటు ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనగ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 1975వ సంవత్సరం అక్టోబర్ 31వ తారీకున గుజరాత్ రాష్ట్రంలోని నాడియార్ పట్టణంలో ఝూవేర్ భాయ్, గులాబ్ బాయ్ లాడ్బా దంపతులకు 4వ కుమారుడని ఆయన అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వారికి ఉక్కుమనిషి అని బిరుదు కలదని ఆయన అన్నారు. బార్ డోలిలో జరిగిన సత్యాగ్రహానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ వారు నాయకత్వం వహించడం జరిగిందని ఆయన అన్నారు.1931వ సంవత్సరములు జాతీయ మహాసభకు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారు నాయకత్వం వహించడం జరిగిందని ఆయన అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వారితో పాటు భారతదేశం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం చేయడం జరిగిందని మన దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి వారికి ప్రతి భారతీయుడు గుర్తుపెట్టుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ మేనేజర్ బి రాజు, పీఎంయు అధికారి మోహన్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, చక్రధర్ రావు, రాజన్, వెంకటేశ్వరరావు, వేదవతి, అర్చన రమణి, డి. ప్రభాకర్ రావు, రాజేశ్వరి,భీమి రెడ్డి, నాగభూషణం, నాగేంద్ర, సిహెచ్ .నీరజ కే.పోతురాజు ,కే.రాంబాబు, ప్రసాద్, ఏ టీ ఓ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత నినాదంతో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాలీ...

కుప్పం , ఏల్లో సింగం
కుప్పం డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.
భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న దేశవ్యాప్తంగా ఈ దినోత్సవం నిర్వహించబడు తుంది.ఈ సందర్భం గా కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ



విద్యార్థులకు ఐక్యత ,సమగ్రత, దేశభక్తి విలువలను వివరిస్తూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ సంస్థానాలను ఏకం చేసి దేశ సమగ్రతకు అహర్నిశలు కృషి చేశారని ఈ ఐక్యత భావాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఐక్యత ప్రమాణం స్వీకరించారు. అనంతరం కుప్పం నడిబొడ్డున పోలీస్ శాఖ వారితో కలిసి కుప్పం లింకు రోడ్డు నందు ప్ల కార్డులతో కళాశాల విద్యార్థులు మరియు పోలీసుల ఆధ్వర్యంలో భారీగా ఐక్యత ర్యాలీ నిర్వహించడం జరిగింది. చివరగా కుప్పం బస్టాండ్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి.సుధారాణి , కుప్పం డి.ఎస్.పి పార్థసారథి, కుప్పం సర్కిల్ ఇన్స్పెక్టర్లు శంకరయ్య ,మల్లేష్ యాదవ్, సబ్ ఇన్స్పెక్టర్ లు వారి బృందం మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యను పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ లకు కాంగ్రెస్ నేతల ఘన నివాళులు ఐరాల లోకేష్ రెడ్డి

చంద్రగిరి (ఎల్లో సింగం)
భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని అలాగే దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి వేడుకలను తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు
ఈ సందర్భంగా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ గారి జీవితం భారత దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. దేశానికి తొలి మహిళా ప్రధానిగా ఆమె బాధ్యతలు చేపట్టి పలు కీలకమైన నిర్ణయాలను తీసుకొని దేశ పురోగతికి పాటుపడ్డారని చెప్పారు. ఉక్కు మహిళగా ఆమె ప్రపంచ దేశాల గుర్తింపు పొందిందని వివరించారు. తన జీవితాన్ని తుది శ్వాస వరకు ప్రజాసేవలో గడుపుతానని చెప్పిన మాటకు ఉక్కు మహిళగా ఆమె ప్రపంచ దేశాల గుర్తింపు పొందిందని వివరించారు. తన జీవితాన్ని తుది శ్వాస వరకు ప్రజాసేవలో గడుపుతానని చెప్పిన మాటకు అనుగుణంగా ప్రధానిగా ఇందిరా గాంధీ పనిచేశారని దేశంలో పేదరికం లేకుండా చేయాలని గరీబి హఠావో నినాదంతో ముందుకు సాగారని అన్నారు. అలాగే భారతదేశ మొదటి ఉప ప్రధానిగా, హోం మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పనిచేశారని చెప్పారు. దేశ సమైక్యతకు ఆయన తీసుకున్న కఠినమైన నిర్ణయాలు ఆయనను ఉక్కుమనిషిగా మార్చాయన్నారు. వీరి స్ఫూర్తితో నేటి యువతరం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి నుంచి రాజకీయ చాతుర్యాన్ని పునికి పుచ్చుకుని ప్రపంచ దేశాలు నివ్వెర పోయేలా ఇందిరాగాంధీ పాలన సాగించారని తెలియజేశారు. 1964లో ప్రసార శాఖ మంత్రిగా, 1966 నుంచి 1977 వరకు అలాగే 1980 నుంచి 1984 వరకు ప్రధానిగా ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అలాగే అణు ఇంద్ర శాఖ మంత్రిగా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా, అంతరిక్ష వ్యవహారాల శాఖ మంత్రిగా, ప్రణాళికా సంఘం చైర్పర్సన్ గా ఇందిరాగాంధీ ఎంతో బాధ్యతతో పనిచేశారని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర సమరయోధుల్లో ప్రముఖుడని కొనియాడారు. రాజనీతిజ్ఞుడిగా ఆయన దేశ సమైక్యతకు పాటుపడ్డారని 500 కు పైగా సంస్థానాలు భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన పాత్ర మరువలేనిది చెప్పారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ భారత దేశ సర్వతో ముఖాభివృద్ధిలో ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ, ఉక్కుమనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక భూమిక పోషించారని కొనియాడారు. వారిని స్మరించుకోవడంతో పాటుగా వారి ఆలోచనలను అర్థం



చేసుకొని దేశ ప్రగతిలో మనమందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ మాట్లాడుతూ మహోన్నతుల జీవితాలు ఎప్పటికీ ఆదర్శప్రాయంగా ఉంటాయన్నారు. ప్రముఖంగా శ్రీమతి ఇందిరాగాంధీ జీవితం నేటి మహిళల్లోకానికి ఆదర్శమన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని పరిష్కారం దిశగా ప్రయత్నించాలే తప్ప వెనకడుగు వేయకూడదు వివరించారు. తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, తిరుపతి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు హసీనా బేగం, తిరుపతి నగర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి, తిరుపతి నగర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.కృష్ణమూర్తి , తిరుపతి నగర్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్, పిసిసి ఎస్సి విభాగం కార్యదర్శి బోయన నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఘనంగా ఆయుధపూజ

తిరుమల (ఎల్లో సింగం)
తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో శుక్రవారం ఆయుధ పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పాల్గొన్నారు.
ముందుగా వేద మంత్రోచ్చారణ మధ్య శ్రీ పద్మావతి, శ్రీ వేంకటేశ్వరుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం అన్నదానం సిబ్బందిని ఈవో సన్మానించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో 1985లో నిత్యాన్నదాన పథకం ప్రారంభించగా 1994లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ట్రస్టులో రూ.2300 కోట్లు నిధులు ఉన్నాయని తెలిపారు. గత ఆరు నెలల్లో రూ.180 కోట్లు విరాళం అందించారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తులందరికీ నాణ్యమైన అన్న ప్రసాదాలను అందిస్తున్నామన్నారు. ఇందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో దేశవ్యాప్తంగా టీటీడీ పరిధిలోని అన్ని ఆలయాల్లో నిత్యాన్నదానం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. తిరుమలలో అన్న ప్రసాద కేంద్రంలో మరింత మంది సిబ్బందిని నియమించేందుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా దేవాలయాల నిర్మాణంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీవాణి ట్రస్టు ద్వారా 5000 వేల ఆలయాలు నిర్మించేందుకు గత బోర్డు సమావేశంలో నిర్ణయం




తీసుకున్నట్లు తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి అందుబాటులో ఉన్న స్థలం ఆధారంగా రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలుగా మూడు రకాలుగా కేటాయించాలని నిర్ణయించామని చెప్పారు.ఇందుకు సగటున ఒక ఆలయానికి రూ.15 లక్షల అంచనా వ్యయంతో మొత్తం రూ.750 కోట్లు కేటాయించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందని తెలిపారు. రాష్ట్ర దేవాదాయశాఖ ద్వారా ఆ స్థలాలను గుర్తించి ఆలయాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. ఇందుకు మొదట విడతగా రూ.187 కోట్లు విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు శ్రీ రాజేంద్ర, సోమన్నారాయణ, ఈఈ సుబ్రహ్మణ్యం, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఇతర కార్యాలయ సిబ్బంది, క్యాటరింగ్ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## శ్రీ వీర అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న విక్కుర్తి రాంబాబు.



నాగాయలంక ఎల్లో సింగం న్యూస్
నాగాయలంక మండల పరిధిలోని దీనదయాళపురం గ్రామంలో జరిగిన శ్రీ అభయ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు సోదరుడు రాంబాబు పాల్గొన్నారు.దీనదయాళపురం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వీర అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విక్కుర్తి రాంబాబు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అర్చకుని వేదమంత్రాలు నడుమ ఆంజనేయస్వామికి రాంబాబు పూజలు నిర్వహించిన అనంతరం అన్న సమారాధనలో పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. రాంబాబును నిర్వాహకులు సన్మానించారు.అలాగే దక్షిణ మధ్య విద్యా భారతి సేవా ప్రముఖ్ కుందూరు విద్యాన్ రెడ్డి పూజా కార్యక్రమాలలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

## గన్నవరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

గన్నవరం, ఎల్లో సింగం
గన్నవరం బిజెపి ఆఫీసులో శుక్రవారం నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు చిగురుపాటి కుమార్ స్వామి ఆధ్వర్యంలో, గన్నవరం మండల అధ్యక్షులు నీలం అశోక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధునిక భారత నిర్మాణంలో చేసిన అపూర్వ కృషిని స్మరించారు. 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఏకీకరణకు అమూల్యమైన సేవలు అందించిన పటేల్ త్యాగం, నాయకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ??కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాదెండ్ల మోహన్, ఎఎంసి డైరెక్టర్ కానూరు శేషమాధవి, అసెంబ్లీ కన్వీనర్ కురుమద్దాల ఫణికుమార్,ఎస్సీ మోర్చా



మాజీ వైస్ ప్రెసిడెంట్ మేడూరి శేషుబాబు, నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోతే దుర్గారావు, మండల సెక్రటరీ పస్తం ప్రసాద్, మండల జనరల్ సెక్రటరీ వెంకటకృష్ణ, ఉంగుటూరు మాజీ మండల అధ్యక్షులు రామ్ కోటి, గన్నవరం మాజీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఆత్మనిర్భర్ భారత్ మండల కన్వీనర్ పాము సిద్ధూ, అలాగే కొల్లి శ్రీను, అబ్బురి జాన్, అప్పల ఆనంద్, చంటి బాబు, నాగరాజు, చిన్నం రాము, రేమాలి అంజలి, మామిడి అనూష తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను బాధితులకు బియ్యం నిత్యావసర సరుకులు ఉచిత పంపిణీ

ఉంగుటూరు, ఎల్లో సింగం
: కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం, పెద్ద ఆవుటపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు, స్థానిక రేషన్ షాపు నందు గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలో ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మున్న రామకృష్ణ, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల పార్టీ సెక్రటరీ కుందేటి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ గొట్టుముక్కల కృష్ణారావు, మాజీ పాలకేంద్ర అధ్యక్షులు యార్లగడ్డ విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్ అజీజ్ నగర్ లోని ద వెన్యూ కన్వెన్షన్ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు నారా రోహిత్, శిరీషలను ఆశీర్వదించాను. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపాను నరసింహ యాదవ్.

# విజయవాడ మున్సిపల్ పాలకవర్గం తీర్మానం రద్దు

**-స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్‌పై వ్యతిరేక తీర్మానం చెల్లదు - ప్రభుత్వ హెచ్చరిక!**

**-విజయవాడ వీఎంసీకి ప్రభుత్వం షాక్**

**-విజయవాడలో స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ ఏర్పాటు**

**-కౌన్సిల్ తీర్మానాన్ని రద్దు చేసిన సర్కార్**

విజయవాడ:"ఎల్లోసింగం",ప్రత్యేక ప్రతినిధి –

విజయవాడ నగర పాలకవర్గం ఇటీవల చేసిన ఒక కీలక తీర్మానం ప్రభుత్వ ఆగ్రహానికి కారణమైంది. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఏర్పాటు చేయాల్సిన "స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్"కు వ్యతిరేకంగా మున్సిపల్ పాలకవర్గం అక్టోబర్ 8న చేసిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రద్దు చేసింది.ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం, పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. సురేష్ కుమార్ సంతకంతో విడుదలైన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది

"ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.753 (తేదీ: 30-07-2025)ను అమలు చేయడం తప్పనిసరి. పాలకవర్గం తీసుకున్న తీర్మానం ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఉన్నందున అది చెల్లదు."

ప్రభుత్వం ఈ నిర్ణయంతో, మేయర్ రాయన భాగ్యలక్ష్మి నేతృత్వంలోని పాలకవర్గంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ముఖ్యంగా, డ్వాక్రా సంఘాలకు చెందిన చిరు వ్యాపారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న సానుభూతిని దృష్టిలో ఉంచుకుని, వారికి మార్కెట్ స్థలాలు కేటాయించాలనే నిర్ణయం ప్రభుత్వ స్థాయిలో ముందుగానే తీసుకున్నప్పటికీ, స్థానిక పాలకవర్గం వాటిని పట్టించుకోలేదని ఆదేశాల్లో పేర్కొంది.స్మార్ట్ మార్కెట్ ఏర్పాటుతో పట్టణంలోని చిన్నచిన్న వ్యాపారులకు శాశ్వత స్థలాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో, స్థానిక నిర్ణయాలు ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఉండకూడదని అధికారికంగా హెచ్చరికలు జారీ చేసింది.మొత్తం మీద, ఈ పరిణామంతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం మరియు ప్రభుత్వ యంత్రాంగం మధ్య మెలకువైన పరస్పర విభేదాలు బహిర్గతం అయ్యాయి. స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ అమలుపై ఇకపై ప్రభుత్వం నేరుగా పర్యవేక్షణ చేపట్టే అవకాశం ఉందని మున్సిపల్ వర్గాలు చెబుతున్నాయి.




# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## తుఫాన్ తో దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే - రైతు సంఘాల నాయకులతో సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే

ఏలూరు జిల్లా ఎల్లో సింగం స్టాఫ్ రిపోర్టర్

కొయ్యలగూడెం మండలం పరింపూడి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రైతులకు ఆర్థిక, వ్యవసాయ పరమైన భరోసా కల్పించారు ముంథా తుఫాన్ ప్రభావం వల్ల పరింపూడి గ్రామ పరిసరాల్లో విస్తృత స్థాయిలో పంటలు దెబ్బతినడంతో గ్రామ రైతులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు శుక్రవారం గ్రామానికి వెళ్లి నష్టపరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎమ్మెల్యే మైదానాల్లోకి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టాన్ని సమీక్షించారు. వరి తదితర పంటలు ముంథా తుఫాన్ వానలతో దెబ్బతిన్నాయని రైతులు వివరించగా, ఎమ్మెల్యే వారికి పూర్తి భరోసా ఇచ్చారు. నష్టపరిహారం కోసం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్‌లతో చర్చించి అర్హులైన ప్రతి రైతుకూ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ .రైతు కష్టపడి పండించిన పంట ఇలా తుఫాన్ వానలతో నాశనం కావడం చాలా బాధాకరం. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తక్షణమే తీసుకువెళ్తాం. ప్రతి రైతు నష్టపోకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. రైతులందరూ ధైర్యంగా ఉండాలి. ప్రజలకు తోడుగా ఉండటం నా బాధ్యత అని అన్నారు.అలాగే గ్రామంలోని విద్యుత్, రోడ్డు సదుపాయాలు కూడా తుఫాన్ వానలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి, వాటి పునరుద్ధరణకు సంబంధిత అధికారులకు సూచనలు తుఫాన్ వానలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి, వాటి పునరుద్ధరణకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులతో సమావేశమై తుఫాన్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అవసరమైతే ప్రత్యేకంగా ప్రభుత్వ బృందం గ్రామంలో నష్టాల అంచనా వేయడానికి పంపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, బీజేపీ మండల అధ్యక్షులు బొలిశెట్టి వాసు, టౌన్



అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, కోనా కుమార్ బాబు, సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్, టిడిపి మండల కార్యదర్శి బొబ్బర్ చినరాజు, ఎస్టి కమిషన్ సభ్యురాలు కాక లక్ష్మి, ఎడ్యుకేషనల్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి, తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆకుల అరుణ, వ్యవసాయ శాఖ ఏడి బుచ్చిబాబు, తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా టీడీపీ ప్రభుత్వం

గన్నవరం, ఎల్లో సింగం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, గౌరవ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు గన్నవరం మండల పరిధిలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో వసతి పొందిన దాదాపు 172 కుటుంబాలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరపున ప్రకటించిన నిత్యావసర సరుకులను మరియు నగదు సహాయాన్ని శుక్రవారం సాయంత్రం గన్నవరం మండల తహసిల్దార్ కె.శివయ్య నేతృత్వంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొంతు చిన్నా, కృష్ణా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, ఏఎంసీ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు, ఏఎంసీ డైరెక్టర్ కానూరు శేషుమధవి, టిడిపి నాయకులు అన్నే హరికృష్ణ, బుస్సే నాగప్రసాద్, సూరిబోయిన రాంబాబు, జనసేన పార్టీ నాయకులు చిమట రవివర్మ, టిడిపి బీసీ సెల్ నాయకులు మోదుగుమూడి సత్యనారాయణ, గన్నవరం మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు బుస్సే సరిత, నెక్కంటి శ్రీదేవి, కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, కేసరపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కోసూరి వెంకట్, బుద్ధవరం పి.ఏ.సి.ఎస్ చైర్మన్ ముద్రబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నారా రోహిత్‌కు యార్లగడ్డ ఆశీర్వచనాలు

గన్నవరం :ఎల్లో సింగం



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుని కుమారుడు సినీ నటుడు, నారా రోహిత్ వివాహానికి హాజరైన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రోహిత్ శిరీష దంపతులను ఆశీర్వదించారు. నారా రోహిత్, శిరీష ల వివాహం గురువారం రాత్రి హైదరాబాదులోని అజీజ్ నగర్ లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ ఈ వివాహంతో ఒక్కటవుతున్న నారా రోహిత్, శిరీష దంపతుల వైవాహిక జీవితం నిండునూరేళ్ళు సాగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ తోనూ, ఈ కార్యక్రమానికి హాజరైన సహచర ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, పులవర్తి నాని, బ్రహ్మారెడ్డి, యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ శ్రీకాంత్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మాజీ మంత్రి దేవినేని ఉమా తదితర నాయకులతో యార్లగడ్డ

# మొంథా ప్రభావిత ప్రజలకు నిత్యావసర సరుకులను మరియు నగదు పంపిణి

బాపులపాడు, :ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, గౌరవ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు బాపులపాడు మండల పరిధిలో ఎ సీతారామపురం, ఉమామహేశ్వరపురం, వీరవల్లి ,పెరికీడు గ్రామాలలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో వసతి పొందిన దాదాపు 69 కుటుంబాలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరపున ప్రకటించిన నిత్యావసర సరుకులను మరియు నగదు సహాయాన్ని ఈరోజు సాయంత్రం లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %వీ=వా% బి మురళీకృష్ణ, రాష్ట్ర మాల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, వేగిరెడ్డి పాపారావు, గుండపనేని ఉమా వరప్రసాద్, మండల కార్యదర్శి పుట్ట సురేష్, ఎ సీతారామపురం,ఉమా మహేశ్వరపురం,వీరవల్లి,పెరికీడు గ్రామ పార్టీ అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, కొండపల్లి వెంకటేశ్వరరావు,అమృతవల్లి సూర్యనారాయణ,కొత్తూరు ఆంజనేయులు, వీరవల్లి %జూఖఎం% చైర్మన్ కలపాల రాజా, వీరవల్లి సర్పంచ్ పిల్ల అనిత,మండాది రవీంద్ర,మొవ్వ వేణుగోపాల్, పాండురంగారావు,సతీష్, గరికపాటి శ్రీను,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ ను నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, కాలువలు పలు సమస్యలపై వినతులు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచించారు...

# "గొల్లపూడి ఆర్ఆర్ నగర్ అక్రమ నిర్మాణాల అడ్డా?"

## అట్కిన్సన్ హై స్కూల్ రోడ్డులో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు!

విజయవాడ,"ఎల్లో సింగం" ప్రత్యేక ప్రతినిధి
విజయవాడ పరిధిలోని గొల్లపూడి ఆర్ఆర్ నగర్, ఒకప్పుడు ప్రశాంతమైన నివాస ప్రాంతం. ఇప్పుడు మాత్రం అక్కడి దృశ్యం పూర్తిగా మారిపోయింది. అట్కిన్సన్ హై స్కూల్ రోడ్డులో ఎడా పెడా భవనాలు, యాజమాన్య అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రజల కళ్లముందే నిబంధనలు అతిక్రమించి, కొంతమంది కాంట్రాక్టర్లు, భవన యజమానులు "అదనంగా" అంతస్తులు పెడుతున్నారు. పర్మిషన్ రెండుంటే ు నాలుగు అంతస్తులు నిర్మించడం "సాధారణం"గా మారింది.

**చట్టం బలహీనమా? లేక అధికారులు లోపమా..?**

ప్రజలు పలుమార్లు గొల్లపూడి పంచాయతీ అధికారులకు, సీఆర్డీఏ (%జ=ణూ%) విభాగానికి ఫిర్యాదులు చేసారు. అయితే అధికారుల ప్రతిస్పందన మాత్రం "మౌనం"తో ముగుస్తోంది. పర్యవేక్షణకు వెళ్లాల్సిన వారు కళ్ళు మూసుకుని తిరుగుతున్నారనే ఆరోపణలు ప్రజల్లో విస్తరిస్తున్నాయి."చట్టం పుస్తకాలలో మాత్రమే ఉందా?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి పౌరుడి మనసులో మిన్నంటుతోంది. ప్రజల ప్రాణాలతో ఆడుకునే ఈ అక్రమాలు ఎవరికి



లాభం? ఎవరికి మినహాయింపు?

**రేపటి ప్రమాదానికి బీజం నేడు వేస్తున్నారా?**

అనుమతి లేకుండా పెరుగుతున్న భవనాలు కేవలం నగర అందాన్ని చెడగొట్టడం కాదు ు భవిష్యత్తులో ప్రాణాంతక ప్రమాదాలకు కూడా కారణమవుతాయి. భూకంపాలు, వర్షాలు, నేల దిగజారిపోవడం వంటి ఘటనల సమయంలో ఈ నిర్మాణాలు కూలిపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? నేడు ఒక అక్రమ భవనం కూలకపోతే, రేపు ఒక సమాజం కూలిపోవడం ఖాయం.

**ప్రజల విన్నపాలు, అధికారుల మౌన సమాధానం:**

'ఇలా కట్టడాలు జరుగుతున్నాయి, రోడ్డు మూసుకుపోతుంది, విద్యార్థులకు ప్రమాదం" అని ప్రజలు, స్కూలు యాజమాన్యం పలుమార్లు విజ్ఞప్తి చేసినా, స్పందన మాత్రం లేదు. ఎందుకు? ఎవరిని కాపాడటానికి ఈ నిశ్చలత?

**ప్రజలే జడ్జ్ – ప్రభుత్వం జవాబు చెప్పాలి:**

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం అంటే ప్రజలే. ప్రజల కళ్లముందే చట్టాల ఉల్లంఘనలు జరుగుతుంటే ప్రభుత్వం మౌనం ఎందుకు? చట్టం అమలు కాని చోట అవినీతి పెరుగుతుంది ు అవినీతి పెరిగిన చోట సమాజం కూలిపోతుంది. ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే ు "న్యాయం భయపడని నిర్మాణాలు కాదు,
చట్టాన్ని గౌరవించే అధికారులు కావాలి."

**"ప్రజల కళ్లకు కనిపించని అక్రమాల గాథను వెలికి తీయడం మా కర్తవ్యం"**

'ఎల్లో సింగం" తెలుగు దినపత్రిక
ప్రజల సమస్యలే మా ప్రాధాన్యం ు
నిజం వెలుగులోకి రావడమే మా ధర్మం.

# "ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు 3 శాతం స్పోర్ట్స్ కోటా"

## కొండా రవికుమార్





గన్నవరం, ఎల్లో సింగం)
ప్రతభ గల క్రీడాకారును ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 3 శాతం స్పోర్ట్స్ కోటా అమలు చేస్తున్నట్లు గుడివాడ డివిజన్ ఉప విద్యా శాఖాధికారి కొండా రవి కుమార్ తెలిపారు. గుడివాడ డివిజన్ అండర్ 17 బాల బాలికల షటిల్ బాడ్మింటన్ ఎంపికలు గన్నవరం కే వి ఆర్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగింది. ఎంపికలను కొండా రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ప్రతిభా వంతులైన క్రీడాకారును ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 3 శాతం స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇచ్చి రాణించాలన్నారు. ఉత్తమ క్రీడాకారులను జాతికి అందించేందుకు వ్యాయమ విద్య ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సత్తా కలిగిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి కి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖధికారిణి కమల, కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి జి. రాంబాబు, కే.వి.ఆర్ కిషోర్, గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, రిటైర్డ్ ఎయిర్ పోర్ట్ అధికారి శ్రీ సుబ్బారావు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ జవహర్ గారు, శ్రీ సుబ్బారావు పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, రామారావు, బాల కృష్ణ, మీరా సాహెబ్, కృష్ణ ప్రియ, శాంతి, క్రాంతి, టాన్య గిరి తదితరులు హాజరైనారు. గన్నవరం నియోజకవర్గ వ్యాయామ విధ్య ఉపాధ్యాయులచే కొండా రవికుమార్, కమలకు ఘన సత్కారం జరిగింది.

# శాసన సభ్యులను కలిసిన జిల్లా క్రీడా ప్రాధికారిత అధికారి...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
జిల్లాకు కొత్తగా నియమితులైన క్రీడా ప్రాధికారిత అధికారి వాసుదేవరావు పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్రను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు సూచించారు. గ్రామ స్థాయి నుండి క్రీడా పోటీలను నిర్వహించేలా చూడాలని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులు జిల్లాలో ఉన్నారని, వారికి సరైన మార్గదర్శి లేక వారి ప్రతిభను గ్రామ స్థాయిలోనే ప్రదర్శిస్తున్నారని అలాంటి వారిని వెతికి పట్టుకుని జాతీయ స్థాయిలో పతకాలు తీసులువచ్చేలా ప్రోత్సహించాలని శాసన సభ్యులు విజయ చంద్ర చెప్పారు. శాసన సభ్యులను కలిసిన వారిలో మాజీ ప్రాజెక్టు అధికారి తిరుపతిరావు పాల్గొన్నారు..

# పార్వతీపురం మండలంలో సబ్ కలెక్టర్ పర్యటన...





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఇంటి స్థలాలు కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాస్తవాలను తెలుసుకునే దిశలో భాగంగా శుక్రవారం పార్వతీపురం మండలంలోని గోపాలపురం, అడ్డాపుశిల, పిన్నింటి రామినాయుడువలస గ్రామాలను పర్యటించారు. దరఖాస్తుదారు లతో నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో రెవిన్యూ, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యోగ భోగేశ్వరి స్వామి దేవాలయంలో నూతన కమిటీ



మదనపల్లి (ఎల్లో సింగం)
రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు కలుసుకొని ధన్యవాదాలు తెలుపుకున్న శ్రీ యోగభోగేశ్వర దేవాలయం నూతన కమిటీ అధ్యక్షులు కొప్పుల వెంకటరమణ మరియు సభ్యులు పి.వరప్రసాద్,కె.ప్రకాష్ నాయుడు,ఎస్ఎల్ నరసింహులు, సి.మల్లిక,బి.శివ కుమార్ ముఖ్య టిడిపి నాయకులు చంద్రశేఖర్, జెసి రెడ్డప్ప మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు..నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపి దేవాలయం అభివృద్ధి చేయాలని, ఎలాంటి సమస్య ఉన్న దృష్టికి తీసుకుని రావాలని తగు సూచన సలహాలు అందజేసిన శ్రీరామ్ చినబాబు .

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in